మారాలి.. మారి తీరాలి

ఏటా రూ.70 కోట్లకు పైగానే జరిమానాలు ● పాయింట్ల నేపథ్యంలో మార్పు అవశ్యం

ఈనాడు, హైదరాబాద్

శిరస్త్రాణం ధరించకుండా వాహనం నడిపినందుకో.. ఎర్రలైటు పడినా సిగ్నల్ జంపింగ్ చేసినందుకో.. మద్యం తాగి వాహనం నడుపుతూ దొరికినందుకో.. ఇలా ఉల్లంఘన ఏదైనా కానీ రాజధాని నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో వాహనదారులు ప్రతి రోజు చెల్లిస్తున్న సగటు జరిమానా ఎంతో తెలుసా..? దాదాపు రూ. 9లక్షల పైమాటే. ఈలెక్కన ఏటా సుమారు రూ. 70 కోట్లకు పైగానే జరిమానాల రూపంలో ఉల్లంఘనుల జేబుల్లో నుంచి ప్రభుత్వ ఖజానాకు జమ అవుతోంది. ప్రస్తుతం పాయింట్ల నమోదుతో జరిమానాలకు తోడు అవీ తోడైతే లైసెన్స్ పైనే ప్రభావం చూపనుంది. ఈనేపథ్యంలో వాహనదారులు మారి తీరాల్సిన అవసరం ఏర్పడింది.



మోటారు వాహనాల చట్టం నిబంధనల్ని ఉల్లంఘించే వాహనదారులపై దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో మాత్రమే పాయింట్ల విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ విధానం కేంద్ర మోటారు వాహనాల చట్టంలోనే ఉన్నా దేశంలో ఇంకా ఎక్కడా అమల్లో లేదు. తొలిసారిగా తెలంగాణాలో.. అదీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోనే ఈనెల నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో జరిమానాలకు తోడు లైసెన్స్‌దారులపై పాయింట్లను నమోదు చేస్తున్నారు. రెండేళ్లలో 12 పాయింట్లు నమోదైతే లైసెన్స్ రద్దు చేసే సన్నాహాల్లో ట్రాఫిక్ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటివరకు ఉల్లంఘనలకు పాల్పడితే జరిమానాలు చెల్లించి బయటపడే పరిస్థితి ఉండేది. ఇకపై కూడా అలా బయటపడతామనుకుంటే కుదరదు. మొదటికే మోసం రావొచ్చు. ఉల్లంఘనలు హద్దు మీరితే మీరు వాహనం నడిపే అవకాశముండదు. అయినా సరే అని మొండికేస్తే చలు లెక్కించడం ఖాయం. అందుకే వాహనాన్ని రోడ్డు పైకి తీసుకొచ్చే ముందే తగిన స్పృహ ఉండాలి.

లేదంటే వడ్డింపుతోపాటు కేసులు అదనం

మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలు ఇలా..

నగర కమిషనరేట్ పరిధిలో ఇదీ పరిస్థితి..

ఏడాది	కేసులు	జరిమానాలు
2014	30,47,169	రూ. 35,75,46,610
2015	30,23,086	రూ. 32,25,45,023
2016	30,87,499	రూ. 31,02,61,375
2017 జూన్ వరకు	13,46,248	రూ. 10,98,55,915

సైబరాబాద్, రాచకొండ పరిధిలో..

కమిషనరేట్	కేసులు	జరిమానా
సైబరాబాద్	12,40,027	రూ. 28,65,81,355
రాచకొండ	2,61,643	రూ.10,23,79,750

(గత ఏడాది గణాంకాలు మాత్రమే)

ప్రస్తుతమైతే రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కితేనే..

ప్రస్తుతం ఈ మూడు కమిషనరేట్ల పరిధిలో కాంటాక్టు, నాన్‌కాంటాక్టు పద్ధతిలో జరిమానాలు విధిస్తున్నారు. ఉల్లంఘనుల్ని గుర్తించినప్పుడు రహదారులపైనే ఆపి జరిమానా విధించడాన్ని కాంటాక్ట్ చలానాగా.. వాహనదారుడిని ఆపకుండానే ట్రాఫిక్ సిబ్బంది చేతిలోని కెమెరానో లేక కూడళ్లు, ప్రధాన రహదారులపై ఉన్న సీసీ కెమెరాలు చిత్రీకరించే ఉల్లంఘనల్ని కంట్రోల్ రూంలోని సిబ్బంది సంగ్రహించడం ద్వారానో జరిమానా విధించడాన్ని నాన్ కాంటాక్ట్ చలానాగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పాయింట్ల విధానం అమలైన తర్వాత ఈ రెండు విధాలా జరిమానాలు యథావిధిగానే ఉండనున్నాయి. వీటికితోడు ఉల్లంఘనుల్ని గుర్తించి వారి లైసెన్స్‌లపై పాయింట్లను నమోదు చేస్తున్నారు. ఇప్పటికైతే కేవలం వాహన తనిఖీల సమయంలో గుర్తించిన ఉల్లంఘనులపై మాత్రమే పాయింట్లను నమోదు చేస్తున్నారు. ఎందుకంటే.. పాయింట్లను నమోదు చేసేది వాహనదారుడి లైసెన్స్ పైనే కాబట్టి అలా చేస్తున్నారు. ఉల్లంఘనకు పాల్పడిన వాహనదారుడిని గుర్తించినప్పుడు మాత్రమే అతడి లైసెన్స్‌పై పాయింట్లు నమోదు చేసే అవకాశముంది. ఒకవేళ ఒకరి వాహనాన్ని మరొకరు తీసుకెళ్లి ఉల్లంఘనకు పాల్పడితే.. ప్రత్యక్షంగా అతడిని గుర్తించకుండా లైసెన్స్‌పై పాయింట్లను నమోదు చేయడం సరికాదు కాబట్టి ఇలా చేస్తున్నారు. కానీ సమీప భవిష్యత్తులో నాన్‌కాంటాక్ట్ పద్ధతిలోనూ పాయింట్లను నమోదు చేసే అవకాశముండటంతో ఇప్పటినుంచే వాహనదారులు జాగ్రత్త పడటం అలవాటు చేసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

● ఉరి వేసుకున్న యువకుడు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణప్రసాద్ కథనం ప్రకారం... అనంతపురం అరవింద్ నగర్‌కు చెందిన దేవరకొండ ఎర్రిస్వామి ఏడాది క్రితం నగరానికి వచ్చి తిరుపతికి చెందిన స్నేహితుడు హర్షవర్ధన్‌తో కలిసి సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్‌టేక్డీ ప్రాంతంలో గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఎంటెక్ పూర్తి చేసిన ఎర్రిస్వామి స్థానికంగా ఉన్న విద్యాసంస్థలో శిక్షణ పొందుతూ ఐఈఎస్‌కు సన్నద్ధమౌతున్నాడు. ఎర్రిస్వామితోపాటు ఉంటున్న హర్షవర్ధన్ రోజులాగే సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్లి రాత్రి ఏడు గంటల సమయంలో తిరిగివచ్చాడు. గది తలుపులు ఎంత తట్టినా తీయకపోవడంతో విషయాన్ని ఇంటి యజమాని దృష్టికి తీసుకువెళ్లాడు. అక్కడికి చేరుకున్న ఇంటి యజమాని గది వెనుకవైపు ఉన్న కిటికీలోంచి చూడగా ఎర్రిస్వామి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో వెంటనే స్థానిక సుల్తాన్‌బజార్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అప్పటికే ఎర్రిస్వామి మృతి చెందడంతో శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వేలిముద్ర నిపుణులు అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మంగళవారం పోస్టుమార్టం అనంతరం ఎర్రిస్వామి మృతదేహాన్ని తలిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రిస్వామి మృతికి ప్రేమ వ్యవహారం కారణమై ఉండొచ్చని భావిస్తున్న పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

● అనుమానాస్పద స్థితిలో బాలిక ఆత్మహత్య

జహానుమా, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన రెయిన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. స్టేషన్ సెక్టార్ ఎస్సై గోవిందుస్వామి తెలిపిన వివరాల ప్రకారం... యాకుత్‌పురా సెగ్మెంట్ ఎస్ఆర్‌టీ కాలనీ బస్తీకి చెందిన సయ్యద్ అబ్దుల్ సయిద్ కుమార్తె సయ్యదా ఖతీజా ఫాతిమా (14) స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతోంది. సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొద్దిసేపటి తరవాత గమనించిన తల్లిదండ్రులు కిందికి దించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మరణోత్తర పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి వెనుక బలమైన కారణాలు ఉన్నాయని, పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తరవాతే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

● రెయిలింగ్ ఢీకొని యువకుడి మృతి

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: వేగంగా వెళుతున్న బైకు, టోలిచౌకి ఫ్లైఓవర్ రెయిలింగ్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలపాయ్యాడు. లంగర్‌హౌస్ ఎస్సై రవీందర్ కథనం ప్రకారం... మల్లేపల్లి ప్రాంతానికి చెందిన నాజర్(25), రహనుద్దీన్(25) స్నేహితులు. మంగళవారం సాయంత్రం బైకుపై టోలిచౌకివైపు వెళుతున్నారు. వేగంగా వెళుతున్న వీరి బైకు అదుపు తప్పి టోలిచౌకి ఫ్లైఓవర్‌పై రెయిలింగ్‌ను ఢీకొట్టింది. బైకు వెనకాల కూర్చున్న రహనుద్దీన్ కింద పడటంతో తలకు గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరిగి రహనుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు గాయాలైన నాజర్‌ను చికిత్స కోసం నానల్‌నగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

● 348 బీరు సీసాలు స్వాధీనం

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో అక్రమంగా బీరు సీసాలను ఇక్కడకు తీసుకున్న ఇద్దరు వ్యక్తులలో ఒకరిని అరెస్టు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. పటేల్ నగర్‌లో నివసించే ఆకుల సతీష్ (26) అనుమతి లేకుండా మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడ బీరును విక్రయించుకునేందుకు లాలాపేటలో 348 సీసాలను తీసుకుని పటేల్ నగర్‌కు వస్తున్నాడు. ఈమేరకు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు ప్రశాంత్‌నగర్ రైల్వే క్వార్టర్సు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా సతీష్ వారి కళ్లుగప్పి పరారయ్యాడు. ఆటోడ్రైవర్ నరేష్ (25)ను అరెస్టు చేసి బీరు సీసాలను, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేశారు.

● లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

మాదన్నపేట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతూ లారి కింద పడి చనిపోయిన సంఘటన సంతోష్‌నగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....సోమవారం అర్ధరాత్రి రక్షాపురం వద్ద రోడ్డు ఓ వ్యక్తి దాటుతుండగా చాంద్రాయణగుట్ట పైవంతెన నుంచివేగంగా వస్తున్న లారీ ఢీకొనడంతో, లారీ కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతోష్‌నగర్ పోలీసులు తెలియజేశారు.



ట్రక్కు.. వ్యాపార ట్రిక్కు

జాకీర్ హుస్సేన్.. హరియాణాకు చెందిన ఇతనో బతక నేర్చిన వ్యాపారి. తన కంటైనర్ లారీకి సరుకు రవాణా బేరాలు లేనపుడు ఖాళీగా మాత్రం కూర్చోడు. వస్త్రాలు, రగ్గులు, దుప్పట్లు, దిండ్లు వంటి వాటిని కంటైనర్‌లో నింపి నెలపాటు రాష్ట్రాలన్నీ తిరుగుతూ విక్రయిస్తుంటాడు. వాహనంలో కొంత భాగాన్ని వంటగదిగా వినియోగిస్తున్నాడు.



వినదగునెవ్వరు చెప్పిన.. అజ్ఞాత శ్రీమంతుడి పాఠాలు!



నగరం గురించి ఏ మాత్రం తెలియని ఒక కుర్రాడు నెల రోజుల్లో నాలుగు ఉద్యోగాలు సంపాదించగలిగాడు. తను చదివిన చదువుకు తగ్గ కొలువా? నచ్చిన ఉద్యోగమా అని చూడలేదు. చేతిలో రూ.500 మాత్రమే ఉన్నాయి.. నెలరోజులు ఊరు కానీ ఊరులో బతకాలి. శ్రీమంతుల కుటుంబం నుంచి వచ్చినా తమ కుటుంబ కట్టుబాట్ల మేరకు గుర్తింపును వెల్లడించకూడదు. ఇటువంటి పరిస్థితుల్లో గుజరాత్ నగల వ్యాపారి కుటుంబం నుంచి వచ్చిన హితార్థ్ ఘన్‌శ్యాం డోలాకియా తను అనుకున్నది సాధించాడు. నెల రోజుల ప్రయాణంలో మనకు ఎన్నో పాఠాలను చెప్పకనే చెప్పి వెళ్లాడు.

– ఈనాడు, హైదరాబాద్


హితార్థ్



ప్రయత్నం ఆపొద్దు

కొన్నాళ్లు ప్రయత్నించాక ఉద్యోగం దొరకలేదని నిరుత్సాహ పడి కొలువుల వేట మానేస్తారు. ప్రయత్నం ఆపొద్దు అనేది గుజరాత్ కుర్రాడు నేర్పిన పాఠం. ఊరు నుంచి నగరానికి వచ్చాక సిటీలో రెండురోజు జాలీగా గడిపాక.. ఇలా వాయిదాలు వేయకుండా తొలిరోజు నుంచే ప్రయత్నం మొదలెట్టాలి. మీ ప్రయత్నాన్ని చూసి ఇతరులు చేయూతనిచ్చే అవకాశం ఉంది.

ఖాళీగా ఉండొద్దు..



నగరంలో చాలామంది కుర్రకారు ఉద్యోగాలు దొరక్క ఖాళీగా ఉంటున్నారు. నచ్చిన కొలువు వచ్చేదాక ఎదురుచూసే వారు మరికొందరు. ఖాళీగా కుటుంబానికి భారమవుతున్నామనే దిగులు ఉన్నా.. అడుగు ముందుకు పడక సతమతమయ్యే వారు ఎందరో. ఖాళీగా ఉండకుండా మొదట దొరికిన ఉద్యోగంలో చేరాలి. అక్కడి అనుభవం.. పరిచయాలు కోరుకున్న కొలువుకు బాటలు పడేలా చూసుకోవాలి. నచ్చకపోతే మనసు చంపుకుని పనిచేయాల్సిన పనిలేదు. మరో ఉద్యోగంలో చేరొచ్చు.



ఉన్న చోటు నుంచి..

ఉద్యోగ వేటలో ఉన్న చోటనే అంటే కొన్నిసార్లు దొరకపోవచ్చు.. అవసరమైతే ఊరు వదిలి.. నగరం దాటి వెళ్లడానికి సిద్ధపడాలి. సొంత నగరంలో చిన్న ఉద్యోగాలంటే నామోషీగా భావిస్తుంటారు. అడ్డంకుల్ని తెలియని ప్రాంతంలో అధిగమించవచ్చు. అక్కడి భాష నేర్చుకోవడం వంటి కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవచ్చు. హైటెక్‌సిటీలో ఉద్యోగాల కోసం నాగోల్‌లో ఉండి ప్రయత్నించే బదులు.. మణికొండలో ఉంటే ప్రయాణభారం తగ్గుతుంది. అమీర్‌పేటలో ఉంటే ఐటీ రంగంలో పోకడలు.. ఏ విభాగంలో ఉద్యోగాలు ఉన్నాయనే విషయాలు సులభంగా తెలుస్తాయి. ఇక్కడే అద్దె గదుల్లో, హాస్టల్‌లో ఉంటున్నప్పుడు ప్రాంతం మారడానికి కూడా సిద్ధపడక వెనకబడి పోతుంటారు.

మౌనం వీడాలి



చిన్న కుటుంబాలు.. బడి, కళాశాల తప్ప మరో ప్రపంచం తెలియని చాలా మంది కుర్రాళ్లు చదువులో ముందుంటే ఫర్వాలేదు. ప్రాంగణ నియామాల్లోనే కొలువులు దొరుకుతాయి. అందరూ చదువుల్లో చురుగ్గా ఉండకపోవచ్చు కదా! బయట ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నప్పుడు ఎక్కువ మందితో మాటలు కలపాలి. పరిచయాలు పెంచుకోవాలి. ఆటోడ్రైవర్, క్యాబ్‌డ్రైవర్, టీకొట్టు ఇలా ఎవరైనా కావొచ్చు. సమాచారం కోసం వారిని సంప్రదించడంలో తేలికభావం వద్దు. గుజరాత్ కుర్రాడికి సలహా ఇచ్చింది ఓ ఆటోవాలా.

నైపుణ్యాలు మెరుగు



ఉద్యోగాలకు కావాల్సింది కమ్యూనికేషన్ స్కిల్స్. ఈ రోజుల్లో భాషానైపుణ్యాలు చాలాముఖ్యమని ఇప్పటికే ఉద్యోగవేటలో ఉన్నవారికి అనుభవంలోకి వచ్చి ఉంటుంది. డిగ్రీలు లేకపోయినా.. చేతిలో సర్టిఫికెట్లు లేకపోయినా నైపుణ్యం ఉంటే సిటీలో కొలువు సంపాదించడం పెద్ద కష్టమేమి కాదని మరోసారి నిరూపితం అయ్యింది. గుజరాత్ కుర్రాడు హిందీ, ఇంగ్లీష్ బాగా మాట్లాడటంతో కొలువు సంపాదించడానికి ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం రాలేదు.



గుర్తుంచుకోవాలి

ప్రతి దశలో ఎవరో ఒకరు ఏదో రూపంలో సాయపడుతూనే ఉంటారు. ప్రతిఫలం ఆశించకుండా చూసే వారే ఎక్కువ శాతం ఉంటారు. సమాజంలో మంచి ఇంకా బతికే ఉందని వీరు గుర్తు చేస్తుంటారు. ఇది మున్ముందు కొనసాగాలంటే ఇలాంటి వ్యక్తులను మర్చిపోకుండా.. ఉన్నతస్థానంలో ఉన్నప్పుడు అవసరమైన వారికి మీకు తోచిన రూపంలో సాయం చేయడానికి ప్రయత్నించాలి.


అవి అలా.. ఇవి ఇలా!



అమీర్‌పేట ప్రధాన రహదారిలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన కుండీల్లో మొక్కలు ఎండిపోయాయి. అక్కడే మరోచోట రహదారికి అడ్డంగా విభాగినుల వద్ద ప్రయాణాలు సాఫీగా సాగకుండా పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. నిర్వహణలో లోపాల వల్ల అవసరమైన చోట లేకుండా.. అనవసరమైన చోట పెరుగుతున్నాయి.



బాలీవుడ్ నటి సందడి

నల్లకుంట శంకరమఠం మార్కెట్ రోడ్డులో ఓ కళ్లద్దాల షోరూంను బాలీవుడ్ నటి, మోడల్ సిమ్రత్ జునేజా మంగళవారం ప్రారంభించారు. వివిధ రకాల కళ్లద్దాలను మోడల్ నాజియాతో కలిసి ఆమె పరిశీలించారు. వారిద్దరు కొద్దిసేపు సందడి చేశారు.

– న్యూస్‌టుడే, నల్లకుంట





నంబరు దాచిపెట్టు... చలానాకు మస్కా కొట్టు..

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా కేసులు బుక్ చేయడంతో పాటు... పాయింట్లు విధిస్తుండటంతో వాహన చోదకులు కొత్త దారులు వెతుక్కుంటున్నారు. వాహనాలపై నంబర్లను కనిపించకుండా చేయడమో... ఏదో ఒక అక్షరాన్ని చెరిపివేయడమో చేస్తున్నారు.

ఎంఎంటీఎస్ వచ్చింది.. మెట్రో వస్తోంది.. అవును.. ఆర్టీసీ సమన్వయమే లేదు!



ఈనాడు, హైదరాబాద్

ఎంఎంటీఎస్ మొదటి దశ అందుబాటులోకి వచ్చి ఒకటిన్నర దశాబ్దం కావస్తోంది. రెండో దశ డిసెంబరులో కొంతమేర రానుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మెట్రో రైలూ నవంబరులో పరుగులు పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఈ వ్యవస్థల మధ్య సమన్వయం లేకపోవడమే నగర ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతోంది. ఆ గురుతర బాధ్యతను నెరవేర్చాల్సిన ఆర్టీసీలో ఇంకా కార్యాచరణ మొదలు కావడం లేదు.

మెట్రో రైళ్లు రానివ్వండి.. కాలనీలకు బస్సులు తిప్పి.. మురిసేలా చేస్తామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. కానీ ఒకటిన్నర దశాబ్దం కిందట అందుబాటులోకి వచ్చిన ఎంఎంటీఎస్ రైళ్లకూ ఇప్పటికీ ఆర్టీసీ బస్సులు అనుసంధానం కాలేదు. నగరంలో 21 ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. వీటిలో సగం స్టేషన్లకు ఆర్టీసీ బస్సుల సౌలభ్యం లేదంటే సమన్వయం తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

సన్నాహాలేవి?

ప్రజారవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అసెంబ్లీలో ఏర్పాటు చేసిన నగర ప్రజాప్రతినిధుల సమావేశంలో రవాణా మంత్రి అనేక సూచనలు చేశారు. ఆ దిశగా ఇప్పటికీ ఒక్క అడుగు పడలేదు. నగరంలో కొత్త బస్సుల ఊసే లేదు. దాదాపు 20 శాతం సిటీ బస్సులు సామర్థ్యం లేనివి అయినా.. వాటికే మరమ్మతులు చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ జోన్ నెట్టుకొస్తోంది. వంద మినీ బస్సులను సమకూర్చుతామని మంత్రి చెప్పారు. ఈ బస్సులు కాలనీల్లోంచి మెట్రోకు అనుసంధానిస్తారని అందరూ భావించారు. నగరంలో ఒక్క మినీ బస్సూ అందుబాటులోకి రాలేదు. మెట్రో రైల్వేస్టేషన్లకు ఏఏ కాలనీల నుంచి ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో వస్తారనే అధ్యయనమూ చేయలేదు.

అందుకే ట్రాఫిక్ చిక్కులు..

ఎంఎంటీఎస్ రైలు రాగానే ఆ ప్రయాణికులను కార్యాలయాలకు, కాలనీలకు తీసుకెళ్లే ఆర్టీసీ వ్యవస్థ నగరంలో మృగ్యం. ఈ పాత్రను ఆటోవాలాలు పోషిస్తున్నారు. హైటెక్ సిటీ రైల్వేస్టేషన్లో మహిళా ఐటీ ఉద్యోగుల కోసం మినీ బస్సులను నడుపుతున్నారు. తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా వీటిని నిర్వహిస్తున్నారు. ఇవీ సక్రమంగా ఉండటం లేదని ఐటీ ఉద్యోగులు వాపోతున్నారు. దాదాపు 4 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్న చోట కేవలం 20 సర్వీసులు ఎంతమంది అవసరాలు తీర్చుతాయి? చాలా బస్సులను హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ మీదుగా నడిపితే ఈ ప్రయాణికులకు కొంత వెసులుబాటు ఉంటుంది. ఇలాంటి సమన్వయం లేకనే ఐటీ కారిడార్లో ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యకృత్యం అవుతున్నాయి. త్వరలో వచ్చే మెట్రోకైనా ఇలాంటి సమన్వయం లేకుంటే ఇబ్బందులు మరింత పెరుగుతాయని ప్రజా రవాణా అధ్యయన నిపుణులు ప్రశాంత్ చెబుతున్నారు.

ఒకటే పాస్ ఎప్పుడో...

ఎంఎంటీఎస్ - ఆర్టీసీ సిటీ బస్సు పాస్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ రెండు ప్రయాణ వ్యవస్థల మధ్య సమన్వయం లేకపోవడంతో ఈ పాస్‌లకు ఆదరణ కరవైంది. ఇప్పుడు మెట్రో వస్తున్న వేళ.. నగరంలోని ప్రజారవాణా వ్యవస్థను అనుసంధానం చేస్తూ.. ఒకటే రీఛార్జి చేసుకునే ఏటీఎం కార్డు మాదిరి బస్సు పాస్‌ను ప్రవేశపెడితే చిల్లర సమస్యకు పరిష్కారమే కాదు.. ఏది అందుబాటులో ఉంటే.. దానిని దొరకబుచ్చుకొని నగర ప్రయాణం సాఫీగా సాగిపోయే అవకాశం లభిస్తుంది. ఈ దిశగా ఎంఎంటీఎస్, మెట్రో, ఆర్టీసీ అధికారులు ఆలోచించాలని ప్రయాణికులు కోరుతున్నారు. పాలనా యంత్రాంగం ప్రజారవాణా వ్యవస్థల మధ్య సమన్వయానికి ప్రయత్నించాలంటున్నారు. విశ్వనగర ఖ్యాతి ప్రజారవాణాతోనే ముడిపడి ఉందనే విషయాన్ని గుర్తిస్తే ట్రాఫిక్ చిక్కులు, కాలుష్య ఇబ్బందులు, ఇంధన వ్యయం తగ్గుతుందంటున్నారు.

రుణాలిస్తాం... తీసుకోండి..!



ఈనాడు–హైదరాబాద్

- **తక్కువ వడ్డీకే ఇస్తామంటూ ప్రకటనలు**
- **డిపాజిట్లు, ప్రాసెసింగ్ రుసుం పేరిట వసూళ్లు**
- **ఆపై పెద్దమొత్తంలో టోకరా**

తక్కువ వడ్డీకే రుణాలిస్తామంటూ సైబర్‌నేరగాళ్లు అంతర్జాలం ఆధారంగా సరికొత్త రీతితో ప్రచారం చేస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. వందరూపాయలు రుణంగా తీసుకుంటే నెలకు వడ్డీ కేవలం అర్ధ రూపాయి మాత్రమే తీసుకుంటామంటూ బురిడీ కొట్టిస్తున్నారు. విదేశీ నాన్ బ్యాంకింగ్ రుణాల పేరుతో వీరు మోసాలు చేయడం మొదలుపెట్టారు. దాతృత్వ సంస్థలు, నెట్‌వర్క్ కార్యకలాపాల పేర్లతో వెబ్‌సైట్లను ప్రారంభించి తక్కువ వడ్డీకే రుణాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతోపాటు అంతర్జాలంలో పరిశ్రమలు, యజమానుల వివరాలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, ఫార్మా కంపెనీలు, వాటిల్లోని ఉన్నతోద్యోగుల వివరాలు, మెయిల్ సేకరిస్తున్నారు. వాయిదాలు మాత్రం తప్పక చెల్లించాలని, దాతృత్వ సంస్థ ద్వారా ఇస్తుండడంతో ఆదాయపు పన్ను స్వల్పంగానే ఉంటుందని నమ్మిస్తున్నారు. బ్యాంకుల్లో రుణం తీసుకునే పద్ధతి కొంత క్లిష్టంగా ఉండడంతో కొందరు సాఫ్ట్‌వేర్ సంస్థల యజమానులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు వీరి మాయమాటలకు ఆకర్షితులవుతున్నారు. రూ.లక్షల్లో చెల్లించి మోసపోతున్నారు. ఇలా ఆరునెలల వ్యవధిలోనే రూ.65లక్షల వరకూ బాధితులు నష్టపోయారని సైబర్‌క్రైమ్ అధికారులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు దిల్లీకి వెళ్తున్నామని వివరించారు.

రూ.50లక్షలిస్తామంటూ వైద్యురాలికి టోపీ

పాతబస్తీలో ఉంటున్న ఒక వైద్యురాలు నెల క్రితం ఒక ఆంగ్లపత్రికలో తక్కువ వడ్డీకే రుణం ఇస్తామంటూ శివం ఫైనాన్స్, తమిళనాడు వారు జారీచేసిన ప్రకటనను చూశారు. వెంటనే స్పందించి తనకు రూ.50లక్షలు రుణం కావాలని కోరారు. ఇందుకు అవసరమైన ఆస్తి పత్రాలు తనఖాగా ఉంచుతామంటూ తెలిపారు. పేరు రిజిస్ట్రేషన్‌కు, రుణ మంజూరుకు తొలుత రూ.50వేలు చెల్లించాలని ఓ వ్యక్తి ఫోన్ చేసి ఖాతా సంఖ్య సూచించాడు. సదరు వైద్యురాలు రూ.50వేల నగదు జమచేశారు. అప్పు ఇచ్చేందుకు ముందుగా ధరావతు కట్టాలని ఇందుకోసం రూ.8లక్షలు నగదు జమచేయాలంటూ నమ్మబలికారు. ఇందుకు కూడా సరేనని ఆమె ఆ సొమ్మును చెల్లించారు. అనంతరం ఆదాయపు పన్ను పేరుతో మరో రూ.3లక్షలు కావాలంటూ కోరారు. రుణమొత్తాన్ని రూ.కోటికి పెంచామని ఇందుకోసం మరింత నగదు చెల్లించాలని సూచించారు. ఇలా కేవలం 20రోజుల వ్యవధిలో మరో రూ.3.50లక్షలు నగదు ఖాతాల్లో వేయించుకున్నారు. రూ.50లక్షల రుణానికి రూ.15లక్షలు చెల్లించినట్టు గుర్తించిన వైద్యురాలు ఎప్పుడిస్తారు? అని గట్టిగా కపిల్‌ను నిలదీయగా.. చెక్కులు పంపుతున్నామని సమాధానమిచ్చాడు. రెండురోజుల తర్వాత మళ్లీ ఫోన్ చేయగా... అది పనిచేయకపోవడంతో మోసపోయానని గ్రహించిన వైద్యురాలు సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దిల్లీలో ఉంటున్న నైజీరియన్లు ఈ పనిచేశారంటూ ప్రాథమికంగా గుర్తించారు.

స్వీయజాగ్రత్తలే మందు..

తక్కువ వడ్డీకి రుణాలిస్తామంటూ ఫోన్ చేసినా, మెయిల్స్ పంపినా స్పందించవద్దని సైబర్‌క్రైమ్ పోలీస్ అధికారులు తెలిపారు. రుణాలిస్తామంటూ మోసాలకు పాల్పడే ముఠాలు దిల్లీ, నోయిడాల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే దిల్లీ పోలీసులు కొన్ని ముఠాలను అరెస్ట్‌చేసి నిందితులను జైలుకు పంపారన్నారు. వీరి మోసాలు ఉత్తరాది రాష్ట్రాల్లో తెలిసిపోవడంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలపై దృష్టికేంద్రీకరించారని పేర్కొన్నారు. జాతీయ, కార్పొరేట్ బ్యాంకులతో పాటు... నాన్‌బ్యాంకింగ్ సంస్థలు కూడా వడ్డీరేట్లను ఆర్.బి.ఐ. మార్గదర్శకాల మేరకే వసూలు చేస్తాయని, ఇలా కాకుండా అంతకంటే తక్కువ వడ్డీ అంటే నమ్మకూడదని వివరించారు. ప్రాసెసింగ్ రుసుం, ఇతర వివరాల పేరుతో డబ్బు జమచేయాలని డిమాండ్ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.



మాదాపూర్‌లో మెట్రో డివైడర్లను దాటేందుకు ఓ యువకుడి అవస్థ

పాదచారులకు అడ్డు 'గోడ'

(మొదటి పేజీ తరువాయి) తార్నాక, మూసాపేట, తదితర ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటయ్యాయి. కానీ ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసు లేకపోవడంతో వాహనచోదకులు ఆగడంలేదు. ఎరుపు రంగు లైటు వెలిగినా దూసుకు పోతుండటంతో పాదచారుల కష్టాలు ఏమాత్రం తీరడం లేదు.

ఎక్కడ దాటాలో చెప్పండి..

నగర ప్రజలకు ఎక్కడ రోడ్డు దాటాలో తెలియదని, పౌర స్పృహ లోపించిందని అధికారులు వ్యాఖ్యానిస్తుంటారు. ఎక్కడ రోడ్డు దాటాలనే ప్రశ్నకు మాత్రం బదులు ఇవ్వలేకపోతున్నారు. ఎల్‌అండ్‌టీ సంస్థ నగరమంతా రోడ్డు మధ్యలో పూల తోటల్ని అభివృద్ధి చేసేందుకు అడ్డుగోడలు కడుతుండటం వాళ్లని మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా దారులన్నింటినీ మూసేయడం ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 50కి పైగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు నిర్మించేందుకు జీహెచ్‌ఎంసీ ఏడాది క్రితం టెండర్లు పిలిచింది. నిబంధనలు సరిగా లేకపోవడంతో ఈ ప్రక్రియకు ప్రకటనల సంస్థలు ముందుకు రావడం లేదు. సొంతంగా నిర్మించ తలపెట్టిన బ్రిడ్జీలనైనా పూర్తి చేసిందా అంటే అదీ లేదు. మెట్రో రైలు మార్గం, పెరిగిన వాహనాల రద్దీ నేపథ్యంలో ప్రస్తుతం ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు నగరానికి అత్యవసరం. అయినా పీపీపీ విధానం అంటూ జీహెచ్‌ఎంసీ నగరవాసుల్ని ఇబ్బంది పెడుతోందనే విమర్శలు వస్తున్నాయి.



నగరంలో కంటైనర్ల సంస్కృతి పెరుగుతోంది. కార్యాలయాలు, సెక్యూరిటీ గృహాలు, చిరు వ్యాపారాల కోసం వీటిని వినియోగించేవారు పెరుగుతున్నారు. సులభంగా తరలించే వీలుండటమే ఇందుకు కారణం. మూసాపేటలో ఓ కంటైనర్‌ను హోటల్‌గా మార్చిన దృశ్యం.



చిన్నప్పటి నుంచి పిల్లలు అడిగిందల్లా కొని ఇవ్వడం వారి భవిష్యత్తుకే ముప్పుగా మారుతోంది. దాని ధరతో సంబంధం లేకుండా చాలామంది పిల్లలు వారికి నచ్చిన వస్తువునల్లా కొనిమ్మని తల్లిదండ్రులను పట్టుపడుతుంటారు. వాటి అవసరం ఏమేరకు ఉందో లెక్కించకుండా పిల్లలు అడిగారని చాలా మంది తల్లిదండ్రులు కొనేయడం పరిపాటిగా మారింది. దీనితో పిల్లలు పెడదారి పట్టడానికి ఎక్కువ ఆస్కారం ఉందని నిపుణులు వివరిస్తున్నారు. పిల్లలు చిన్నచిన్న కష్టాలు ఎదుర్కొనేలా చేయాలని వారు వివరిస్తున్నారు. చాలామంది పిల్లలకు పొదుపు అనేదే తెలియట్లేదని, చిన్నవయస్సు నుంచే ఆ పాఠాలు నేర్పితే భవిష్యత్తులో వారికి అది మంచి అలవాటు అవుతుందని వారు వెల్లడిస్తున్నారు.



చిన్న వయస్సుకి పొదుపు పాఠాలు!

- అడిగిందల్లా ఇవ్వడం మంచిది కాదు
- వద్దన్నా వినేలా తర్ఫీదు ఇవ్వాలి
- చిన్న చిన్న కష్టాలు ఎదుర్కొనేలా చేయాలి

ఈనాడు, హైదరాబాద్

హైదరాబాద్ మహా నగరానికి విద్య, ఉద్యోగరీత్యా వస్తున్న వారే ఎక్కువ. ఉదయం నుంచి రాత్రివరకు విధుల్లో పూర్తిగా నిమగ్నమవ్వడం.. ఇంటికి రావడంతో అలసిపోయి పిల్లల గురించి పట్టించుకోకుండా ఉండేవారే నగరంలో ఎక్కువగా ఉంటున్నారు. కొందరు మాత్రం ఏ కొద్ది సమయం ఖాళీగా ఉన్నా కుటుంబసభ్యులతో గడుపుతున్నారు. పిల్లలు అడిగిందల్లా కొనిఇవ్వడంలో మాత్రం ఆచితూచి చూసేవారు తక్కువే. ఒకరిని చూసి మరొకరు వస్తువు ధరతో సంబంధం లేకుండా కొని ఇచ్చే అలవాటు పిల్లలకు చేసేస్తున్నారు. ఇదే వారికి ముప్పు తీసుకొస్తోంది. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో పిల్లల పేరున పొదుపు ఖాతా తెరచి వారికి పొదుపు చేయడం అలవాటు చేయాలని నిపుణులు వివరిస్తున్నారు. ప్రోత్సాహకంగా ఇచ్చిన నగదుని పిల్లలు పొదుపు చేసే విధానం అలవాటుగా మార్చాలని వారు పేర్కొంటున్నారు.

చిన్న వయస్సులోనే బైకులు.. ముప్పు

నిండా పదేళ్లు పూర్తి కాకుండానే పిల్లలకు ద్విచక్ర వాహనాలు కొని ఇచ్చేస్తున్నారు. వారికి లైసెన్స్ లేకుండానే సందుల్లో తొక్కుకుంటాడు అంటూ తల్లిదండ్రులు వత్తాసు పలుకుతున్నారు. అలా మొదలైన వారి ప్రయాణం ఏదో ఒకచోట దుర్ఘటనలకు దారితీస్తోంది. నగరంలో చాలామంది విద్యార్థులు ఈ తరహా ప్రమాదాలకు గురవుతున్నారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు నచ్చిన వాహనాలు కొని ఇచ్చేస్తున్నారు. ఇటీవల పలు ప్రమాదాలకు మైనర్లే కారణమవుతున్నట్లు పోలీసుల గణాంకాలు వివరిస్తున్నాయి.

పిల్లల చేతుల్లో ఖరీదైన చరవాణులు.. వద్దు

ఏమాత్రం ఖాళీ దొరికినా పిల్లలు చరవాణులతోనే ఆడుకుంటున్నారు. వీరు వినియోగించేవి అత్యంత ఖరీదైనవి కావడం విశేషం. చిన్నపిల్లలు ఏడిస్తే కూడా చరవాణిలో పాటలు పెట్టడం లేదా ఆటలాడుకొనేలా ప్రోత్సహించడం చాలామంది తల్లిదండ్రులు అలవాటు చేసేస్తున్నారు. పిల్లలను సంరక్షణ కేంద్రాల్లో రోజంతా ఉంచి.. సాయంత్రం వారిని ఇళ్లకు తీసుకొచ్చింది మొదలు 70శాతం మహిళలు వారికి చరవాణులు ఇస్తున్నట్లు ఇటీవల నగరంలో ఒక సర్వేలో తేలింది. పిల్లలకు ఆట వస్తువులు ఇవ్వకుండా చరవాణులే ఇవ్వడంతో వారికి వచ్చే ఇబ్బందుల గురించి తెలియకే ఇలా చేస్తున్నామని 40శాతం మంది మహిళలు తెలిపారు.



ట్యాబ్‌లలోనే పాఠాలు..?

నగరంలో చాలా ప్రైవేటు పాఠశాలలు హైటెక్ హంగులను ప్రదర్శిస్తున్నాయి. మూడు, నాలుగో తరగతుల్లో పిల్లలకు ట్యాబ్‌లను అలవాటు చేస్తున్నాయి. మా పాఠశాలలో హోమ్‌వర్కు ట్యాబ్‌ల్లోనే చేయాల్సి ఉంటుందని యాజమాన్యాలు వివరిస్తున్నాయి. దీంతో చిన్నవయస్సులోనే చరవాణులకు పిల్లలు అలవాటుపడిపోతున్నారు. అదే అలవాటుగా మారి పర్యవేక్షణ లేక ఇంటర్‌నెట్‌లో అందుబాటులో ఉండే నీలిచిత్రాలు, బొమ్మలు వారిపై ప్రభావం చూపి పెడదారి పట్టే ప్రమాదం ఉందని నిపుణులు వివరిస్తున్నారు. చదువుపై శ్రద్ధ తగ్గే ప్రమాదం ఉందంటున్నారు.

ఇలా చేస్తే మేలు..

- పుస్తకాలు, కథలు, పత్రికలు చదివించడం అలవాటు చేయాలి.



- ఇతర పిల్లలతో కలిసి ఆడుకునే వీలుంటే అందుకు కొంత సమయం కేటాయించాలి.



- పొదుపు పాఠాలు నేర్పాలి. వారిని ప్రోత్సహించేందుకు ఇచ్చే ప్రతి రూపాయి దాచుకొనే అలవాటు చేయాలి. వాటితోనే వారికి కావాల్సిన వస్తువులను కొనుగోలు చేయించాలి.



- చిన్న వయస్సు వారికి వాహనాలు కొని ఇవ్వడం మంచిది కాదు.
- ఇంట్లో చేసే పనుల్లో చిన్నచిన్నవి వారికి అప్పగించాలి. దగ్గరలోని దుకాణాలకు వారిని పంపించి కొనడం అలవాటు చేయాలి.
- చరవాణులు, కంప్యూటర్లకు పిల్లలను సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచితే మంచిది.



మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే..: సుధీర్‌కుమార్, వ్యక్తిత్వ వికాస నిపుణులు

నగరంలో చాలామంది తల్లిదండ్రులు.. తమ పిల్లలు అడిగిందల్లా కొనేస్తున్నారు. దాని విలువ, ఉపయోగం గురించి అవగాహన కల్పించకుండానే కోరికలు తీర్చేస్తున్నారు. కొనిపించుకున్న కొద్ది రోజులకే వాటిని పక్కన పడేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలంటే వారు చిన్న చిన్న కష్టాలు ఎదుర్కొనేలా చూడాలి. అడిగిందల్లా ఇచ్చి వారిని ప్రమాదాల్లోకి నెడుతున్నారనే విషయాన్ని గుర్తించాలి. చాలామంది పిల్లలు.. తమ స్నేహితులను చూసి కోరికలు పెంచుకుంటున్నారు. వాహనం, ఖరీదైన చరవాణి ఇలా పలు వస్తువులను కోరిన వెంటనే ఇవ్వడంతో వారి భవిష్యత్తుని తల్లిదండ్రులే అంధకారంలోకి నెట్టేస్తున్నారని గుర్తించాలి.



పోటీల్లో విజేతలైన చిన్నారులు

అలరించిన చిన్ని కృష్ణులు



విజేతకు బహుమతి అందజేస్తున్న జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు రెండోరోజు కన్నుల పండువగా కొనసాగాయి. మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన వేడుకలు రాత్రి 12 గంటల వరకు కొనసాగాయి. స్వామివారికి అభిషేకాలు, 108 వంటకాలతో విశేష నివేదన, రాజభోగ హారతి, సాయంత్రం ఆరు గంటలకు సంధ్య అభిషేకం, రాత్రి 10-12 గంటల వరకు 108 కలశాలతో మహాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాల్లో హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ఆధ్వర్యంలో 'శ్రీకృష్ణ కిడ్స్' పేరిట శ్రీకృష్ణ వేషధారణలతో పోటీలు నిర్వహించారు. 15 మంది చిన్నారులను విజేతలుగా ప్రకటించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాల్లో దైవజ్ఞశర్మ, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, సినీ సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి పీవీ సింధు తల్లిదండ్రులతో కలిసి ఊంజల్ సేవ చేశారు. మంగళవారం డోలోత్సవం, ఊంజల్ సేవల్లో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, జస్టిస్ సీతారామమూర్తి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



స్వచ్ఛ నమస్కార్ కార్యక్రమాన్ని ప్రకటిస్తున్న రాజస్థాన్ మంత్రి ధన్‌సింగ్ రావత్, కలెక్టర్ భగవతి ప్రసాద్ తదితరులు

రాజస్థాన్‌కు విస్తరించిన 'స్వచ్ఛ నమస్కార్'

ఈనాడు, హైదరాబాద్: నగరవాసుల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన పెంచేందుకు జీహెచ్‌ఎంసీ ఇటీవల 'స్వచ్ఛ నమస్కార్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. అధికారులు, సిబ్బంది పలకరింపుల్లో కరచాలనానికి బదులుగా నమస్కారం చేయాలని కమిషనర్ డాక్టర్. బి. జనార్ధన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వాన్ని సైతం ఆలోచింపజేసిన ఈ కార్యక్రమాన్ని స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రాజస్థాన్‌లోని బన్స్వారా జిల్లా అందిపుచ్చుకుంది. రాష్ట్ర మంత్రి ధన్‌సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ భగవతి ప్రసాద్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామీణుల్లో స్వచ్ఛ స్ఫూహను పెంపొందించేందుకు స్వచ్ఛ నమస్కార్ ఉపయోగపడుతుందని జిల్లా స్వచ్ఛ భారత్ ప్రేరక్ మనీష్ విశ్నోయి తెలిపారు. సర్కారు ఉద్యోగులతో పాటు పౌరులు సైతం ఈ నిబంధన పాటించాలని ఆయన కోరారు.

శంషాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ మార్కెట్ మంగళవారం నాటి కూరగాయల ధరలు కిలో.. టమాట 50, ఆలుగడ్డ 25, బెండకాయ 45, దొండకాయ 25, చిక్కుడుగాయ 45, కాకరకాయ 40, దోసకాయ 30, కాకరకాయ 40, వంకాయ తెల్లది 45, గోకరకాయ 35, బీర్నీసు 35, బీరకాయ 40, క్యారెట్ 35, క్యాలీఫ్లవర్ 30, క్యాప్సికం 35, పచ్చిమిర్చి 45, ఉల్లిగడ్డలు 30, కందగడ్డ 30, చేమగడ్డ 35, సొరకాయ 25, పొట్లకాయ 20.

రావాలన్నా.. వెళ్లాలన్నా.. నిరీక్షణే


శంషాబాద్ రైల్వే గేట్ వద్ద నిరీక్షణ..

☛ రైల్వేగేటు, రైల్వే కమాన్‌తో ఇక్కట్లు

☛ ప్రతి పది నిమిషాలకోసారి ఆగాల్సిందే..

☛ శంషాబాద్‌లో వాహనదారుల కష్టాలు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని పురాతన రైల్వే కమాన్ వద్ద నిత్యం వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు. శంషాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ కావడం, మండల కార్యాలయం ఇక్కడే ఉండడంతో పరిసర గ్రామాల ప్రజలు నిత్యం ఎంతో మంది ఇక్కడికి వస్తుంటారు. అయితే గ్రామంలోకి రావాలంటే ఒకవైపు రైల్వే గేటు ఉండగా మరోవైపు రైల్వే కమాన్‌లు ఉన్నాయి. వాహనదారులు ఎవరైనా వీటిని దాటుకొని రావాల్సిందే. రైలు వచ్చిన ప్రతిసారి రైల్వేగేటు వద్ద వాహనదారులు నిరీక్షించాల్సి ఉంటుంది. నానాటికి రైళ్ల సంఖ్య పెరుగుతుండడంతో ప్రతి పది నిమిషాలకు ఒక రైలు వస్తుంటుంది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. గత ముప్పై ఏళ్లుగా ఇవే ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. విమానాశ్రయం ఏర్పాటుతో శంషాబాద్ రూపురేఖలు మారిపోయాయి. దినదినాభివృద్ధి చెందుతుండడంతో జాతీయ రహదారికి రెండు వైపులా కాలనీలు విస్తరిస్తున్నాయి. వాహనాల సంఖ్య పెరుగుతోంది. అయితే అందుకు అనుగుణంగా రోడ్లను విస్తరించకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఒకవైపు గ్రామంలోకి రావాలంటే రైల్వేగేటు, రైల్వేకమాన్‌తో అవస్థలు పడుతుంటే. . గ్రామంలోని రోడ్లు సైతం వాహనాలతో కిక్కిరిసి అడుగు పెట్టలేని దుస్థితి నెలకొంటోంది. రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మించాలని స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కాని ఇంతవరకు ఆ దిశగా ప్రయత్నాలు జరుగలేదు.



శంషాబాద్‌లోని రైల్వే కమాన్ వద్ద రోడ్డు దుస్థితి

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి


ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

శంషాబాద్ గ్రామీణ: పేద పిల్లలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఫుడ్ ప్రాసెస్ టాస్క్‌ఫోర్స్ మాజీ డైరెక్టర్ జి.శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం పంద్రాగస్టు సందర్భంగా పాలమాకుల జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.5వేలు చొప్పున చెక్కులను హెచ్‌ఎం శ్రీనివాస్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. ఆర్థిక అసమానతలు, సామాజిక రుగ్మతలను రూపు మాపే శక్తి కేవలం విద్యకే ఉందన్నారు. బడి బయట ఉన్న బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. నేతలు వై.ప్రవీణ్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, ఉమ్లా, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పుప్పాలగూడలో పతాకావిష్కరణలో వాగ్వాదం

మణికొండ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పుప్పాలగూడలోని సంతోష్‌నగర్ కాలనీ జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం వాగ్వాదానికి దారితీసింది. కాలనీలో జాతీయ జెండాల ఆవిష్కరణకు రావాల్సిందిగా స్థానిక ప్రజాప్రతినిధులను స్థానికులు ఆహ్వానించారు. మంగళవారం జెండావిష్కరణకు స్థానిక సర్పంచి సునీత వచ్చారు. పతకావిష్కరణ సమయంలో కాలనీకి చెందిన పురుషోత్తం అభ్యంతరం చెప్పడంతో వాగ్వాదానికి దారితీసింది. తొప్పులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ తన కులస్థుల మధ్యే అవమానించారని ఆరోపించారు. ఈ విషయమై ఠాణాలో ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. కాలనీవాసుల ఆహ్వానం మేరకే తాము అక్కడికి వెళ్లామని ఎంపీటీసీ లావణ్య భర్త ఆంజనేయులు, వార్డుసభ్యుడు లక్ష్మినారాయణ తెలిపారు.

ప్రేమావతీపేట గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

కాటేదాన్: మైలార్‌దేవుపల్లి డివిజన్ ప్రేమావతీపేట గణేష్ ఉత్సవ కమిటీ మంగళవారం ఎన్నికైంది. అధ్యక్షులుగా బి.ఆర్.సుమన్, ఉపాధ్యక్షులుగా ఎడ్డికాడి రవి, కాసారం మహేష్, ప్రధాన కార్యదర్శిగా బి.ఆశీర్వాదం, ప్రచార కార్యదర్శులుగా బాబురావు, విజయ్‌కుమార్, కోశాధికారిగా సుభాష్, కార్యవర్గ సభ్యులుగా కె.జంగయ్య, ఎ.చంద్రశేఖర్, బాబయ్య, నరసింహ, అర్జున్, సుదర్శన్, రాజు, ఎ.సూర్యం, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

పని చేసేవారికి ప్రజాదరణ ఎప్పుడూ ఉంటుంది


ఎంపీపీ మల్లేష్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

మణికొండ: సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారికి ప్రజాదరణ ఎప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఎంపీపీ తలారి మల్లేష్‌ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలు ఖానాపూర్‌లో నిర్వహించారు. మంగళవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అన్నదాన కార్యక్రమం జరిపారు. అంతకుముందు ఎంపీపీతో కేక్‌ను కట్ చేయించారు. ఎమ్మెల్యే ఆయనకుఅభినందనలు తెలిపారు. తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహా, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నీలేష్, రాజు, కృష్ణ తదితరులు ఉన్నారు.

భారతీయ సంప్రదాయం గొప్పది


చీరకట్టులో ఆకట్టుకున్న విద్యార్థినులు

నార్సింగి: బండ్లగూడ విజ్ఞాన్ కళాశాలలో విద్యార్థినులు స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక (కల్చరల్ డే) దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చీరలు ధరించి ఆకట్టుకున్నారు. వేదికపై నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ కళాశాలల ఛైర్మన్ గౌరు సతీష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంప్రదాయానికి ప్రత్యేక గుర్తింపు, విశిష్టత ఉందని అన్నారు. వాటిని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా సురేష్‌కుమార్


అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ సురేష్‌కుమార్


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

శంషాబాద్ గ్రామీణ: రంగారెడ్డి జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా శంషాబాద్ తహసీల్దార్ జి.సురేష్‌కుమార్‌ను అవార్డు అందుకున్నారు. రెవెన్యూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అయిదుగురు తహసీల్దార్లను ప్రభుత్వం గుర్తించింది. అతి తక్కువ వ్యవధిలో 93శాతం తప్పులు లేని రెవెన్యూ దస్త్రాలుగా సరిదిద్దిన శంషాబాద్ తహసీల్దార్ జి.సురేష్‌కుమార్‌కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కె.విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి రఘునందన్‌రావు, సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య చేతుల మీదుగా సురేష్‌కుమార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రొటెక్షన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్(పీఓటీ) చట్టం కింద స్వాధీనం చేసుకోవడం, న్యాయస్థానం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం విధిగా హాజరు కావడంతోనే ప్రభుత్వం తన విధులను గుర్తించిందని తహసీల్దార్ వివరించారు.

రాజేంద్రనగర్ ఎస్సై వెంకట్‌రెడ్డికి పురస్కారం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ఠాణా ఎస్సై వెంకట్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా వెంకట్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... మరింత బాధ్యతతో విధులు నిర్వహించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

కిక్‌బాక్సింగ్ పోటీలకు సిద్ధం కావాలి


విద్యార్థులకు మెలకువలు నేర్పుతున్న కోచ్‌లు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 20న సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించే జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ అండర్ 14, అండర్ 17 పోటీలకు క్రీడాకారులు సిద్ధం కావాలని తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ప్రధాన కార్యదర్శి అక్రముల్లా హసన్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ అసద్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కిక్ బాక్సింగ్ పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా అక్రముల్లా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు కిక్ బాక్సింగ్‌పై దృష్టి సారించాలన్నారు. షేక్ హాజీ, టి.నాగేశ్వర్‌రావు, సయ్యద్ షర్ఫుద్దీన్, నవీద్, అబ్దుల్ సత్తార్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ముందుండాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నార్సింగి: గ్రామీణ యువత, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుతం చేస్తున్న కృషికి స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేటు సంస్థలు కూడా ముందుకు వచ్చి తోడ్పడాలని ఆయన అన్నారు. గండిపేట మండలం కిస్మత్‌పూర్ గ్రామంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీల ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ చాలా అవసరమన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో తాము ముందుంటామన్నారు. ఎంపీటీసీ సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ కిస్మత్‌పూర్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీపీ తలారి మల్లేష్, మండల తెరాస అధ్యక్షులు నర్సింహా, నాయకులు రామక్రిష్ణారెడ్డి, బి.రాందాస్, భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహాగౌడ్, చంద్రకుమార్, సతీష్, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్


అల్కాపూర్ టౌన్‌షిప్‌లో జెండా వందనం చేస్తున్న కాలనీ వాసులు


జెండా వందనం చేస్తున్న వీసీ డా.ప్రవీణ్‌రావు


దుర్గానగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మువ్వన్నెల జెండా..

మురిపెంగా


పతాకావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి


పద్మశాలిపురం ప్రభుత్వ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు


సర్కిల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీసీ విజయలక్ష్మి


మణికొండలో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచి నరేందర్‌రెడ్డి


శంషాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో..


వీఆర్4యూ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణారెడ్డి తదితరులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. పలు పాఠశాలలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దేశభక్తిగీతాలు, వీరుల విజయగాథలు, మన సంస్కృతి సంప్రదాయాలను చాటుతూ నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


పయోనీర్ స్కూల్లో నృత్య ప్రదర్శన

● రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ విజయలక్ష్మీ జెండాను ఆవిష్కరించారు. సర్కిల్ అధికారులు లచ్చిరాం, స్థానిక కార్పొరేటర్ కోరనిశ్రీలతామహత్మా, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఠాణాలో సీఐ ఉమేందర్ సిబ్బందితో కలసి జెండాను ఎగురవేశారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నిర్మళ జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఉపరవాణాశాఖ కార్యాలయంలో డీటీసీ ప్రవీణ్‌రావు జెండాను ఎగురవేశారు.


బండ్లగూడలో..

● చింతల్‌మెట్ మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, హైదర్‌గూడ నేతాజీ విగ్రహం వద్ద స్థానిక కార్పొరేటర్ విజయాజంగయ్య జెండా ఎగురవేశారు. ఉప్పర్‌పల్లిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సామ ఇంద్రపాల్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఉప్పర్‌పల్లి తెరాస కార్యాలయంలో డివిజన్ తెరాస అధ్యక్షులు పి.ధర్మారెడ్డి జెండా ఎగురవేశారు. పద్మశాలిపురం ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం అమృత జెండాను ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతియూత్ క్లబ్‌లో అధ్యక్షులు వై.గోపాల్ జెండాను ఎగురవేశారు. హైదర్‌గూడ బాబుజగ్జీవన్‌రాం అసోసియేషన్ నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో వనం నర్సింహ్మ మాదిగ జెండాను ఆవిష్కరించారు. శివరాంపల్లిలోని ఆర్య వైశ్యసంఘంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్యగుప్త జెండాను ఎగురవేశారు. రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ కళాశాలలో ప్రిన్స్‌పాల్ ఆంజనేయులు జెండా ఆవిష్కరించారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోని ఉద్యాన విభాగం కార్యాలయంలో శాస్త్రవేత్త హనుమాన్‌నాయక్ జెండాను ఆవిష్కరించారు. పద్మశాలిపురంలోని పద్మజ్యోతి యువజన సంఘంలో అధ్యక్షులు కాశిగారి వెంకటేష్ జెండాను ఎగురవేశారు. పద్మశాలి సంఘం నేతృత్వంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పద్మశాలిసంఘం అధ్యక్షులు నిరంజన్ జెండా ఎగురవేశారు. బుద్వేల్ బస్‌స్టాప్‌లో భాజపా నేత బండారి బాలకృష్ణ జెండాఎగురవేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు జెండాను ఎగురవేశారు.

కాటేదాన్: కులమతాలకతీతంగా దేశ ఐక్యతను చాటి చెబుదామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మైలార్‌దేవుపల్లి డివిజన్‌లోని దుర్గానగర్ చౌరాస్తాలో మంగళవారం ఆయన జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ..కాటేదాన్ పారిశ్రామికవాడతో పాటు ప్రయివేటు కార్యాలయాలు, హోటళ్లలో చిన్నారులెంతోమంది కార్మికులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పిల్లలందరికీ విద్య అందేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కాటేదాన్, గణేష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలు, పద్మశాలిపురం, ఆదిత్యస్కూల్, మైలార్‌దేవుపల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో పలు పాఠశాలల్లో ఆయన జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ప్రేమ్‌దాస్‌గౌడ్, బుచ్చయ్య గుప్త, బిక్షపతి ముదిరాజ్, సోమ శ్రీనివాస్ గుప్త, నిరంజన్‌నేత, అజీజ్, సరికొండ వెంకటేష్, పడమటి శ్రీధర్‌రెడ్డి, అక్కెం కృష్ణయాదవ్, రాజు ముదిరాజ్, గట్టయ్య, కాశిగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

● డివిజన్‌లోని వాడవాడలా మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పంద్రాగస్టు మనకు నిజమైన పండగ అని అన్నారు.

● కాటేదాన్ పయోనీర్ కాన్సెప్ట్ స్కూల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటిచెప్పాయి. పాఠశాల ఛైర్మెన్ ప్రమోద్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కరస్పాండెంట్ ప్రవీణారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీకుమారన్, వైస్ ప్రిన్సిపల్ సుధీర్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

● మైలార్‌దేవుపల్లి డివిజన్ ఆదర్శకాలనీ గాయత్రి పొదుపు సంఘంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంఘం అధ్యక్షురాలు గణమ్మ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

● లక్ష్మీగూడ హౌసింగ్‌బోర్డు కాలనీలో భాజపా నేత అడికెరాజు జాతీయ పతాకాని ఆవిష్కరించారు.

మణికొండ: మణికొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో జాతీయ పతకాన్ని సర్పంచి కె.నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవభారత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీటీసీ రాఘవరెడ్డి, ఉపసర్పంచి నాగేష్, వార్డుసభ్యులు పాల్గొన్నారు. మణికొండలో వీఆర్4యూ సంస్థ నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి పతాకావిష్కరణ చేశారు. వట్టినాగులపల్లిలో సర్పంచి స్వరూప, నాగేష్‌యాదవ్, ఉపసర్పంచి భగవాన్‌సింగ్, తెరాస నాయకులు పాల్గొన్నారు. పుప్పాలగూడలో సర్పంచి ఎం.సునీత జెండా ఆవిష్కరణ చేశారు. నేక్‌నాంపూర్‌లో జరిగిన వేడుకల్లో సర్పంచి ఉశేష్‌కుమార్, ఎంపీటీసీ తామోదన్‌రావులు పతాకావిష్కరణ చేశారు. ఖానాపూర్‌లో ఎంపీపీ మల్లేష్, సర్పంచి ఆర్.నర్సింహా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

● నేక్‌నాంపూర్ అల్కాపూర్‌టౌన్‌షిప్‌లో జరిగిన వేడుకల్లో కాలనీ అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, మనోజ్, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫ్లోటిల్లాలో జరిగిన వేడుకల్లో విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజేంద్రనిమ్జే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

శంషాబాద్‌లో త్రివర్ణ రెపరెపలు

శంషాబాద్: శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈఓపీఆర్డీ అన్నపూర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ ఎల్లయ్య ముదిరాజ్, కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

● గ్రామ పంచాయతి కార్యాలయంలో సర్పంచి సిద్దేశ్వర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

● స్నేహ మహిళా మండల ఆధ్వర్యంలో మండలి అధ్యక్షురాలు శంకరమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. దీపా, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

● కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో హెచ్‌ఎం వెంకటరమణ జెండాను ఎగురవేశారు. శ్రీమేథ డిగ్రీ కళాశాలలో ఛైర్మన్ కోటేశ్వర్‌రావు జెండాను ఎగురవేశారు.

కాటేదాన్: దేశం ఎదుర్కొంటున్న అంతర్గత భద్రతా సమస్యలపై తిరుగులేని పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లబ్‌భాయి పటేల్ పోలీసు అకాడమీ డైరెక్టర్ డి.ఆర్.డోలెబర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. అకాడమీలో ఆమె జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం, అవినీతిని నిర్మూలించాల్సిన అవసరముందన్నారు. అదే విధంగా దేశంలో తరచూ ఏర్పడుతున్న అంతర్గత భద్రతా సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. దేశ ఐక్యత సమగ్రతను కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. శిక్షణ తీసుకుంటున్న పోలీసులు దేశ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ప్రొబేషన్ శిక్షణలో ఉన్న పోలీసుల మార్చ్‌ఫాస్ట్‌ను ఆమె వీక్షించారు. ఎన్‌పీఏ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత భద్రతా సమస్యలపై పోరాటం


గౌరవ వందనం స్వీకరిస్తున్న అకాడమీ డైరెక్టర్ డోలెబర్మన్

నార్సింగి: హైదర్షాకోట్ స్వూర్బాట్రస్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమణాగౌడ్, సర్పంచి క్రిష్ణారెడ్డి, ట్రస్టు ఇంచార్జి పద్మావతి జండా ఆవిష్కరించి బాలికలకు పండ్లు, బిస్కట్లు పంచిపెట్టారు. ఎస్ఐ సుధీర్‌కుమార్, మేనేజరు మూర్తి, రామక్రిష్ణ పాల్గొన్నారు. పీరంచెరువు, బండ్లగూడ, హైదర్షాకోట్, కిస్మత్‌పూర్, మంచిరేవులలో సర్పంచిలు మాలతీ నాగరాజు, హరిక్రిష్ణ, పూలపల్లి క్రిష్ణారెడ్డి, ప్రవీణ్‌యాదవ్‌లు, జయశ్రీ సదానంద్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేష్ జెండా ఆవిష్కరించారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES
CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS · CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS · ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

PACKERS & MOVERS

SAILAXMI PACKERS & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

HOME NEEDS

PEST CONTROL

Golden Pest Control Termit TRMT- 2B/R 2,000/- 3B/R- 2,500/- 10Yrs Guarantee. Cockroach Bite TRMT. Ph: 9618034224/ 9676211260

తేజశ్రీ పెస్ట్‌కంట్రోల్ చెదలు, ఉడ్‌బోరర్ నివారణ 10 సం॥ గ్యారంటీ బొద్దింకలకు జెల్ ట్రీట్‌మెంట్ ఏ వస్తువు కదపనక్కర్లేదు. Rs. 1000/- ★ దేప ఈశ్వర్‌రెడ్డి ✆ 8106000303

JOBS

కపిల్‌చిట్స్ Hyd ప్రై లిమిటెడ్ దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి లీగల్ సెల్స్ హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్, అకౌంట్స్ అసిస్టెంట్స్ డ్రైవర్స్ కావలెను. అనుభవమున్నవారికి ప్రాధాన్యత. దిల్‌సుఖ్‌నగర్ 9848526842, 8096910320 కూకట్‌పల్లి 9948822025/ 7660010098

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 351/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

AUTOMOTIVE

We Purchase used Cars @ Your Doorstep, Spot Cash more than market price Free Immd Transfer. 9550892044/ 7673903901

VEHICLES WANTED

Wanted Suv's & Indica for Hightech City on Trip Basis 2014 Model & Above, Payment Weekly Cont: Immdtly ✆ 9949756097, 9177537136

AUTO FINANCE

New & Used Car Loans Upto 90% Funding Spot Approval Simple Documention from MNC & Nationalised Banks ✆ 7842478428

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

AYHC GHP ఫార్మసీ Hyd/ AP/ TS లో అన్ని మెడికల్ షాప్‌కి సప్లై కొరకు C/F డిస్ట్రిబ్యూటర్స్/ ఏజెంట్స్ up to 40% Income మీ పెట్టుబడి 8500906282.

BUSINESS OFFER

Master Franchise For E-Commerce Co. Excellent Income And Long Term Opportunity for Details Call: ✆ 8008831019.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజనీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 77308 39945.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు. నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి, ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. R.J.ఎంటర్‌ప్రైజెస్, ✆ 77992 51970.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

Srisujala Borewells: 6 1/2, 2000 Ft, 4 1/2, 600 Ft Drilling, Flushing & Rebore with Latest Technology ✆ 9948318666/ 9948329666

EDUCATION

One Sitting BA/ B.Com/ B.Sc/ M.Sc/ Diploma/ B.Tech/ MBA/ MCA/ 10th/ Inter. Chaitanya College, Since: 33 Yrs: AMPT: 93936-70172 KPHB: 96189-41525

Lecturers Training for JEE-Mains, NEET IIT-Foundation: facultyfactory. Balaram: 9885526890, facultypoint@gmail.com

FOOD & RESTAURANT

CATERING SERVICES

Veg 120/- to 300/-, Non Veg. 150/- to 350/- Lunch Packs= 50/- Thali (At Hotel)=80/-. Sudarshan Restaurant, Chikkadpally ✆ 48506016/ 7075545707

HEALTH CARE

HOMEOPATHY

మీకు హైపో థైరాయిడ్/ హైపర్ థైరాయిడ్ ఉంది అని గుర్తించబడినదా? అయితే Shine Homeo Cureకి విచ్చేయండి. ఒక్క సంవత్సరంలో మీ సమస్యకు పరిష్కారం చూపబడును. ✆ 9121005727/ 9121006727

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

Om Swasthik White Ants & Woodbores Tremt. 10 Yrs Guarantee. Cockroach Gel & Spray Tremt. Rs. 499/- ✆ 9542212700, 9542212800.

Pest Master India (Bayer Network Partner & ISI Certified) Call: 9959599888 for Pest Control Services (Termite, Cockroach etc.).

వి. శారద పెస్ట్‌కంట్రోల్‌చే చెదలు, 2BHK-2000/-, 3BHK-2500/-, 10 సం॥ల గ్యారంటీ బొద్దింకలు & బల్లులు వాసనలేని కెమికల్స్‌తో నివారణ. 7396112639/ 8340980649

ప్రభుత్వ గుర్తింపుగల ప్రీమియర్ పెస్ట్ మేనేజ్‌మెంట్‌చే చెదలు, 2BHK-2000, 3BHK-2500, 10 సం॥ గ్యారెంటి నల్లులు, బొద్దింకలు, వాసనలేని జెల్ స్ప్రే 499/-, ✆ 9666240511/ 33

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోంనందు వృద్ధులకు, బెడ్‌పేషంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్నవారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24 గం॥ డా॥, నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. ✆ 9248580427/ 9676335813

REAL ESTATE

HOUSE FOR SALE

Indp 2BHK 19,90,000/- Nr. Hayathnagar Gated Community with all Development Loan LRS R.Laxmareddy. ✆ 9290009902/ 9441091936/ 9000139851

Indp & Duplex Houses HMDA Layout 25 L To 50L 5Km From Adibatla IT Companies Nr. ORR Loans. B.Bheem Reddy ✆ 8885060742/ 9700974808

PLOT FOR SALE

APPA Junction @ Chevella New Venture for Low Cost Fruit Plantation, Malabar Trees, Model Farm House, Farm Plots Ph: 9849096826

Adibatla ITIR Zone HMDA Approved Plots close to TCS, CTS, ORR Junction. Fully developed. Spot Regd. Loans ✆ 9618882020.

Bachupully, Mallampet, ORR Junction (Exit-4) Road Facing Venture 150, 200 (Y) Plots with all Developments ✆ 9030033207, 9959991155.

Adibatla, Sagar Hi-Way Facing HMDA Mega Township Plots & Villas, near TCS, Aero Park, BDL. Inagural Offer 5,999/- Sq yard. 70% Bank Loans. ✆ 9885125154.

133, 200, 267 (Sq.yd) Sandalwood Plots @ Shadnagar, Good Investment Opportunity Swarga Seema Sandalwood Farms Pvt. Ltd. ✆ 9849012500.

Moula- Ali Industrial Plot for Sale 1023 Sq.Yards North West Corner Plot Contact: 9849619544

Adibatla 540 Acres HMDA Mega Venture Sagar Hi-way Facing @ IBP, Intl Dev LP No: 45/2017 Nr.TCS, ORR Wonderla, Loans ✆ 8919372692

5.88 Laks 1 Plot @ Shadnagar highway facing, DTCP with Bank loans. Gated community 24x7Sft, (Opp. Baba Dhaba) ✆ 9177385251.

Buy 200Sq. Get 20g. Gold Free Joynivas HMDA B.B. Nagar 100' City Bus Rd. Facing in Side of R.R.R. Nims, Aims, CCMB, Near Railway Station, EMI & Loans 9963859318.

Ibrahimpatnam 540 Acres @ 5999/- Mega Venture HMDA LPNo: 45/2017. Housing PROJECT - On Sagar Hi-Way Loans 70% ✆ 8886575999.

Adibatla HMDA ప్లాట్లు సాగర్ హైవే TCS, వండర్‌లా పార్కు BDL దగ్గరలో All Dev. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజి॥ లోన్స్ సౌకర్యం. ✆ 9866227875.

శ్రీశైలంహైవే, కడ్తాల్ ఫార్మాసిటీ, RRR కి అతి సమీపంలో నెలసరి Rs: 6 వేల సులభ వాయిదాలతో 18 మలబార్ నీమ్ మొక్కలతో కూడిన ప్లాట్స్ కలవు. Ph: 8186867777

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99897 89749.

షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,00,000/- మాత్రమే ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: Maathrubhoomi Housing Pvt Ltd. # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, Nr.S.R.నగర్, P.S. అమీర్‌పేట్ ✆ 8185936389, 040-40246023.

శంషాబాద్ To షాబాద్ రోడ్డులో క్లియర్ టైటిల్‌తో 300 చ॥గ॥ ఫామ్ ప్లాటు కేవలం 4,50,000/- మాత్రమే, EMI: 30x10,000, డైరెక్ట్ కంపెనీ M.S. ఎస్టేట్, ✆ 9949190981

రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు లోకల్ బస్సుల సౌకర్యంతో 100 గ॥, 1,50,000/- మాత్రమే. EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathrubhoomi Housing Pvt Ltd. # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్. శివబాగ్ కాలనీ, Nr.S.R.నగర్ P.S, అమీర్‌పేట్ ✆ 9849973149, 040-23739969.

గండిమైసమ్మ x రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్ వెంచర్‌లో ప్లాట్స్ LPNo:46/ HMDA/2017, చ॥గ॥ రూ॥ 13,700/-లకే బ్యాంక్ లోన్స్ & స్పాట్ రి॥ Ph: 9951381533.

శంషాబాద్ & అప్పాజంక్షన్ దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు లోకల్ బస్ సౌ॥ 100 చ॥గ॥ 9000తో మీ సొంతం, మిగిలినది EMIలో కట్టండి. ఫ్రీ సైట్ విజిట్, డైరెక్ట్ కంపెనీ RS ఎస్టేట్స్ ✆ 8790201417

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటిస్థలం హైదరాబాద్ (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లీన్‌టైటిల్, స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444

వంగపల్లి: వరంగల్ హైవేకి 1Km లో 100 Ft రోడ్ ఫేసింగ్ DTCP అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటిలో ప్లాట్లు కలవు ప్రతి బుకింగ్‌పై 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9951662211

గుంటూరు విజయవాడ మధ్య మంగళగిరి సమీపంలో గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు, S.R.M. యూనివర్శిటి 4km HCL IT Park 6 km , AP CRDA, RERA నిబంధనలతో. ✆ 99661 49858

150 గ॥ 15 వేలకే రిజి॥ & మిగతా 6500x16 నె॥ వాయిదాలు Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr. సువర్ణభూమి ఇండ్లకు దగ్గరలో సంప్రదించండి: 9505289998

ఆదిభట్ల @ బొంగ్లూరు HMDA గేటెడ్ కమ్యూనిటీ (LP.No)తో "Rich Meadows" ప్లాట్లు & ఇండ్లు అన్ని Devp.తో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఎదురుగా Ph: 7306432555, 8885937555

యాదగిరిగుట్ట వరంగల్ హైవే @ వంగపల్లి J.S.R గ్రూప్ సన్‌సిటీలో హైవే ఫేసింగ్‌కు DTCP 8 వెంచర్‌లలో ప్లాట్లు కలవు. రిజి॥ + రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర: 9440697029

ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥. 1.49 వేలకే. షాద్‌నగర్, మోమీన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000x20 నె॥. 9542671999

ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥. 57 వేలకే. 5 వేలకే బుకింగ్ & మిగితా 4000x13 నె॥ Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి. Ph: 9346887779

న్యూ HMDA సుల్తాన్పూర్ లేఅవుట్‌లో Plots ORR లోపల Exit-4, మెడికల్ డివైస్ పార్క్ దగ్గర 150, 200, 500 Sq.Yds 120' రోడ్‌కి కలవు. బ్యాంకులోన్‌తో ✆ 9247476767.

99000/- లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: 9949695027.

COMMERCIAL SPACE FOR SALE

G+7 Floors Commercial & Office Space For Sale/ Lease 1200 to 10,000 Sft @ Secunderabad. Ready to Occupy. 8801033634 Vasavi Group.

TO-LET

COMMERCIAL

Bank/ Offices, 2500Sft G.Floor Godown 2500Sft Cellar near Sagar ring road L.B.Nagar contact: 9000139851.

SECONDS SALE

We Purchased Used Furniture A/c UPS Batters Electronics Items Old Computer All Types Of Scrap Etc. 9908173810

JOBS

Part/Full Time Home Based On/Offline, DataEntry, Ad-Posting, Copy-Paste, SMS Send, Form Filling, Page Type Convert to Words, No Target, Earn:25-40K. 6Y.Old Govt.Reg. Co. AN ISO:9001-2015 Certified Co, Daily/Weekly Pay. Free Trng.& 9502750123/ 7095750123/ 040-42000192/ 94.

Swiggy is Hiring Part/ Fulltime Delivery Executves in Hyd. Earn Upto 25K (P.M) DL/ Bike, RC/ Pancard/ ID Proof Documents Required. Walk-in. Mon-Sat (10AM-6PM) ✆ 040-30911265

Wanted Receptionist Sr Citizen, Sisters, Ward Boys, Ayas. Chandana Hospitals New Bowenpally, Secbad. ✆ 040-27750415

Part/ Full Time in MNC Work 2-3 Hours per Day, Limited People Required only Serious People Call/ Whatsapp ✆ 9000108096

Walk In Interview for the Post of Chemist & Field Executives Q: BSC or Any Degree , Inter. Attend Interview on Working Days VIRO Labs Shivam Road. Nallakunta. Ph: 040-27421389

Telecallers, Sales/ Pickup Executives, Office boy Wanted Urgently @ Neredmet, Sainikpuri Ph: 7995005975

SBI Life Wanted Sales Officers/ Advisors/ Exe. M/F, Retired. SSC/ INTER/ Degree Salary/ Commission & Benefits. ✆ 9849528880

Wanted @ MNC 77 Vacances Hyd Branch Qly +2, ITI Degree, Diploma Etc. Earn 9,000/- - 16,000/- Free Hostel, Age: 18-28 ✆ 040-65140422/ 9246222604.

Wanted Delivery Boys Required Bike, Driving Licence & Androidmoble Salary 13,000/- Contact: 8886699764.

Wanted Experienced Photo/ Videographers and Album Designers. To Work in Photo Studio ✆ 9849261325/ 9396661325

Wanted Female Sales Executives For Anu Furniture Showroom in Chandanagar. Contact: 9912846932/ 9177806633

Wanted Telecallers, Data Entry Operators, Field Executives and Accountant # Kakateeya Auto Lines Masabtank, Hyd. ✆ 7799906585/ 7799906584.

Wanted Accountant Exp. With Tally ERp9, Lady Telecallers, Xerox Serv. Engineers @ Padmaraonagar ✆ 9849019067/ 9177132689

Wanted Field Executives for A Reputed Company @ Nagole. Fixed Salary + Commission Contact: 9985509327

Wanted Training & Promotion Executives for a Mobile App. Any Graduate, Smart Phone, Bike - Mandatory. Sal: 12 to 15K. Age 20-30 Yrs. Ph: 7799115337.

Female Telecallers & Marketing Exe to CCTV Products to Uppal Near Venkateshwara Temple. ✆ 9618044053, 9603569509.

Wanted Marketing Executives, Telecallers and H.R.Managers at Habsiguda Salary + Commission, Can Contact: 7095465666.

Female Telcalrs: Food & Accmd Free. Fix Sal +. Flat No.5, Ist Flr, Khemson Aprts, beside Shesha Mahal Theatre. Ameerpet. 9959151789

Urg. Req. Lady for Indian Tours & Travels at Himayath Nagar, must Speak English, Hindi & Telugu and Good Salary ✆ 8790006131

UBER Bike Taxi: మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్ ప్లాట్లు మీ ప్రాంతంలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83310 22223.

సికింద్రాబాద్ కాల్‌సెంటర్ వెంటనే కావలెను. P/F టైం, డే/ నైట్ షిఫ్ట్స్, M/F వ: 18-30, మంచిజీతం. # 335, 3rd ఫ్లోర్, చంద్రలోక్ కాంప్లెక్స్, C-బ్లాక్, ప్యారడైస్ 9966342711.

అర్జంటుగా డైరెక్ట్ (తెలుగు) మాట్లాడే కా॥సె॥కై M/F స్టాఫ్, DSNR, ఉప్పల్, సి॥బాద్, అ॥పేట, ECIL, KPHB, MP, B.హిల్స్, హైటెక్‌సిటీ P/F, D/N. జీ: 14-25 K, Q: 10th- PG. ✆ 7032473870.

L.B.నగర్‌లో మా సంస్థలో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కావలెను. వ॥ 18-30 సం॥లు అ: 10th - డిగ్రీ. Sal: 6000/- pm ✆ 9618117892/ 9966278281.

ఉద్యోగ అవకాశం: 2. అకౌంటెంట్స్, 5 మేనేజర్స్, Age: 25-30, విద్య: డిగ్రీ- ఆపైన, Bike- Must, 2 ఆఫీస్‌బాయ్స్, M.S ఎస్టేట్, మియాపూర్ Ph: 9030095027

హైదరాబాద్‌లో బైక్ గల డెలివరీ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. నెల జీతం రూ. 14000+ రూ. 4000/- వరకు ప్రోత్సాహకాలు. సంప్ర: 9059375935, 9676494466

5 స్టార్ హోటల్ డైలీపేమెంట్ క్యాటరింగ్ బాయ్స్ P:400/- F:700/- గర్ల్స్ P:400/- F:1400/- రూం + మీల్స్ ఫ్రీ, సెక్యూరిటిగార్డ్స్, హౌస్‌కీపింగ్ (6000/- 15000/-) ✆ 9666846298/ 7330753758

ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు ఇడ్లీ, దోశ, పూరి, కటింగ్ మాస్టర్స్, బిర్యానీ అసిస్టెంట్స్, కెప్టెన్స్, స్టాల్‌బాయ్స్, క్లీనర్స్, డ్రైవర్స్ కా॥. కర్మన్‌ఘాట్ ✆ 9030728392/ 9700101013

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు (M/F) ఎగ్జిక్యూటివ్స్, MM, AGM లు కావలెను. Fixed సాలరీ, మొబైల్ బిల్, పెట్రోల్, ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7396923573.

SRనగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్ టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ:18-30, D/N షిఫ్ట్స్, M/F మంచి జీతం. # 3rd ఫ్లోర్, గ్రీన్‌హౌస్ బిల్డింగ్ పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రక్కన మైత్రివనమ్. 9391339848.

స్పాట్‌జాయినింగ్, జీతం: 18,000/- అర్జంటుగా ప్రముఖ ఏజెన్సీలకై 300 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్, P/F టైం, ఆల్ ఏరియాస్. Q: 10th - P.G, Age: 18-35Y, Ph: 8897511523

కొండాపూర్‌లోని కొత్తగా ప్రారంభం కాబోతున్న హోటల్‌కి (రెస్టారెంట్‌కి) రిసెప్షనిస్ట్ (F- యంగ్ & టాలెంటెడ్) & M/F అకౌంటెంట్ స్టివార్డ్స్, కెప్టెన్స్, దోశ మాస్టర్లు, రుబ్బింగ్ మాస్టర్లు, అసిస్టెంట్ కుక్‌లు, స్టాల్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. సంప్ర: 8686146906

DSNR డైరెక్ట్ జాబ్. వెంటనే కావలెను. కాల్‌సెంటర్, కస్టమర్‌కేర్, టెలికాలర్స్, డాటాఎంట్రీ, M/F, జీ: 8-15K, Q: SSC-PG, కోణార్క్ థియేటర్ లేన్. Ph: 9390055414.

షాడోఫ్యాక్స్‌కు 200+ డెలివరీ బాయ్స్ కావలెను. బైక్/ DL తప్పనిసరి. జీతము 20 వేల వరకు ఉంటుంది. ★ వెంటనే చేరవలెను. మిస్డ్ కాల్ యివ్వండి- : 01139586596

టి–షర్ట్స్ కుట్టడం కొరకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రియల్స్‌లో పనిచేసిన వారై ఉండాలి. ఫోన్ నెంబర్: 9000901651.

ప్రముఖ కంపెనీకై ఫ్రీలాన్సర్‌గా పనిచేయుటకు గృహిణులు, వ్యాపార వేత్తలు, రిటైర్డ్, ఉద్యోగులు, మార్కెటింగ్ సిబ్బంది, వ: 35-65 సం॥లు, Q: 10 ఆపైన, ✆ 7981608668/ 7989273250

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

లేడీ వార్డెన్ కావలెను. రెసిడెన్షియల్ స్కూల్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీవార్డెన్ కావలెను. జీతం రూ॥ 8000/- భోజనం & వసతి ఇవ్వబడును. సంప్రదించండి. 9640873332 గురుకుల విద్యాపీఠ్ హైస్కూల్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా.

5&3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900/- P/F టైం. రూం+మీల్స్ స్పాట్ పేమెంట్స్ ✆ 7995280048, 9666847563

ప్రముఖ ఆన్‌లైన్ స్టోర్స్‌లో మణికొండ ఏరియాలో ఫుల్ & పార్ట్‌టైమ్ పనిచేయుటకు మార్కెటింగ్, స్టోర్ కీపర్స్, డెలివరీ బాయిస్ కావలెను. సంప్ర॥ ✆ 7993030253



నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రం సమీపంలో ఓ స్థిరాస్తి వెంచర్‌ను చదును చేసేందుకు పనులు చేపట్టారు. పెద్ద గుట్ట ఉండడంతో బండరాళ్లను తొలగించాల్సి వచ్చింది. ఆ పనులను యజమాని ఓ ప్రైవేట్ వ్యక్తికి అప్పగించాడు. దీంతో అతడు తన మనుషులను పేలుళ్లకు పురమాయించాడు. ఏకంగా 50 కిలోల పేలుడు (అమ్మోనియం, జిలిటిన్‌స్టిక్స్, డిటోనేటర్లు) పదార్థాలను సిద్ధం చేశారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఓ బండరాయి కింద పేలుడు పదార్థాలను నిల్వ చేశారు. విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి పేలుడు పదార్థాలను సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేశారు.

గతంలో అబ్దుల్లాపూర్‌మెట్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో రూ.2.10కోట్ల వ్యయంతో నిర్మించనున్న భారీ నీటి ట్యాంకు పునాదుల కోసం గుత్తేదారు ఏ మాత్రం అవగాహన లేని కొందరికి బండరాళ్లను పేల్చే పనులు అప్పగించాడు. వారు మోతాదుకు మించి పేలుడు సామగ్రిని వినియోగించడంతో బండరాళ్లు కాలనీ మొత్తం ఎగిసి పడి ఓ బాలికతోసహా పలువురు గాయపడ్డారు. దీంతో పోలీసులు గుత్తేదారుతో పాటు పేలుళ్లకు పాల్పడిన వారిని జైలుకు పంపించారు.

గతంలో శివారు బండరావిరాల గ్రామంలో సమీప క్వారీ నుంచి తీసుకువచ్చిన పేలుడు పదార్థాలను మానసిన పరిస్థితి సక్రమంగా లేని ఓ బాలుడు.. తన ఇంటి ముందు నిలిపి ఉంచిన రెండు ట్రాక్టర్ల ఇంధన ట్యాంకుల్లో వేసి మండించడంతో అవి మంటల్లో చిక్కుకొని దగ్ధమయ్యాయి. ఈ ఘటన రాత్రి వేళ జరగడంతో పెను ప్రమాదం తప్పింది.

గుట్టుగా పేల్చేస్తున్నారు!


అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు (పాతచిత్రం)

- నిబంధనలకు విరుద్ధంగా పేలుడు సామగ్రి వినియోగం
- పోలీసుల దాడులతో వెలుగుచూస్తున్న వైనం
- ఇకనైనా దృష్టి సారించకపోతే పెనుముప్పే..

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే

అభివృద్ధి పనులు.. భారీ నిర్మాణాలు చేపట్టే క్రమంలో పనులకు అడ్డుగా ఉండే పెద్ద పెద్ద బండరాళ్లను ఇష్టారాజ్యంగా పేల్చేస్తున్నారు. కనీస జాగ్రత్త చర్యలు పాటించకుండా, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి.. పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. అయితే పేలుడు పదార్థాలను వినియోగించాలంటే సరైన అనుమతులతో పాటు నిపుణుల పర్యవేక్షణ అవసరం. సామగ్రిని తగిన మోతాదులోనే వినియోగించి పేలుళ్లు చేపట్టాల్సి ఉంటుంది. నగరం చుట్టూ ప్రమాదకర పరిస్థితుల్లో, నిర్లక్ష్యంగా పేలుడు పదార్థాలను వినియోగిస్తున్న సంఘటనలు ఇటీవల తరచుగా వెలుగుచూస్తున్నాయి.

అక్రమ రవాణాను కట్టడి చేయాలి

పోలీసులు, నిఘా వర్గాలు నిరంతరం సంఘ విద్రోహ శక్తుల కదలికలను గమనిస్తూ ఉంటాయి. అయితే కొందరు వివిధ మార్గాల్లో పేలుడు పదార్థాలను నగర శివారు వరకూ ఎలాంటి ఆటంకం లేకుండా తరలించడం.. గుట్టు చప్పుడు కాకుండా పేలుళ్లకు పాల్పడడం జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సరైన అనుమతులు కలిగిన వారు మాత్రమే వినియోగించాల్సిన పేలుడు సామగ్రి.. సాధారణ వ్యక్తుల వద్దకు సైతం చేరుతోందని, ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే పేలుళ్లు జరిపేందుకు సిద్ధమవుతున్నారని ఆయా ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా నగర శివారుతో పాటు, నగరంలోకి చేరుతున్న పేలుడు పదార్థాలపై నిఘా పెంచి అనుమతి లేని పేలుళ్లను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు బాధ్యతగా నిర్మాణదారులకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఏ మాత్రం పరిజ్ఞానం లేని వ్యక్తులు జరిపే పేలుళ్లతో పెను ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. అంతేకాకుండా పేలుడు సామగ్రి సంఘ విద్రోహులకు అందితే పెను ముప్పుగా పరిణమించే ఆస్కారం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పేలుడు పదార్థాల రవాణాను, వినియోగాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.


జేఎన్‌ఎన్‌యూఆర్‌కాలనీలో ట్యాంకు నిర్మాణానికి పేలుళ్లు జరిపిన ప్రాంతం


పేలుళ్లు జరిపేందుకు అనుమతికి దరఖాస్తు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు(పాతచిత్రం)

ప్రభుత్వం చేపట్టే పనుల్లోనూ..

ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లోనూ కొందరు గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పేలుళ్లు జరుపుతున్నారు. ఇటీవల సంఘటనలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పరిధి జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో రూ. 2.10 కోట్ల వ్యయంతో భారీ నీటి ట్యాంకు(రిజర్వాయర్) నిర్మాణంలో గుత్తేదారు ఎలాంటి అనుమతులు, జాగ్రత్తలు లేకుండా పేలుళ్లకు పాల్పడడం అప్పట్లో కలకలం రేపింది. తాజాగా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న 15 కిలోల పేలుడు పదార్థాలు సైతం ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పనుల్లో వినియోగించేందుకు గుత్తేదారు ప్రోత్సాహంతోనే ప్రైవేట్ వ్యక్తులు సిద్ధం చేశారని ప్రాథమికంగా తేలింది. పైపులైన్, ఇతర అభివృద్ధి పనుల్లోనూ పేలుళ్లు జరపాల్సి వస్తే గుత్తేదారులు నిపుణుల పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే.



ట్రైలర్‌ను విడుదల చేస్తున్న చిత్ర బృందం

'మిట్టి' చిత్రం ట్రైలర్ విడుదల

మాదాపూర్ న్యూస్‌టుడే: వ్యవసాయరంగంలో ఉండే కష్టనష్టాలు, వాటిని అధిగమించే విధానాలను వాస్తవిక రూపంలో ప్రజలకు చూపించేందుకు 'మిట్టి' చిత్రాన్ని తీసినట్లు చిత్ర దర్శకులు అన్షుల్ సిన్హా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మిట్టి చిత్ర ట్రైలర్‌ను మాదాపూర్‌లోని ఫినిక్స్ ఎరీనా కళాకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్షుల్‌సిన్హా మాట్లాడుతూ దేశంలో వ్యవసాయరంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. రైతుల సమస్యలు, నకిలీ విత్తనాలు, వర్షాభావ పరిస్థితులు, రైతుల ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలను ప్రతిబింబించేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా.జి.వి. రామాంజనేయులు, చిత్రయూనిట్ సభ్యులు బాబుయాదవ్, కె. దయాకర్, పింటుకుమార్, అభిలాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే ఆందోళనలు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

నల్లకుంట, న్యూస్‌టుడే: వారం రోజుల్లో ఫీజు బకాయిలు రూ. 1800 కోట్లు విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం బకాయిల విడుదల చేకపోవడంతో కళాశాల యజమానులు విద్యార్థులను వేధిస్తున్నారని, కోర్సులు పూర్తయినా.. ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలేదన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో జరిగిన విద్యార్థి, బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా చేరే విద్యార్థులు ఫీజులు చెల్లించనిదే కళాశాలల నిర్వాహకులు అడ్మిషన్లు ఇవ్వడంలేదన్నారు. ఫీజు రీయింబర్సుమెంటు లక్ష్యం నీరుగారుతోందన్నారు. ఇప్పటికే చాలా వరకు ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 40 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంజి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నేతలు గుజ్జకృష్ణ, శ్రీనివాస్, సతీష్, టీఆర్. చందర్, జి. కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డి



దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ జి.రఘుమారెడ్డి, డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్‌రెడ్డి, మీర్ కమాలుద్దీన్ అలీఖాన్, సీజీఎంలు, ఎస్ఈలు, ఇంజినీర్లు, సిబ్బంది



బేగంపేటలో వందన సమర్పణ చేస్తున్న హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ కె.లక్ష్మణ్, ఎస్ఈ ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, జీఎం బి.ఎన్.రాజేశ్వర్ తదితరులు



మేడ్చల్ కలెక్టరేట్‌లో విద్యార్థుల ప్రదర్శన

అమరుల ఆశయ సాధనకు ఉద్యుక్తులవ్వాలి

హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి

కీసర: స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారని, వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. స్వచ్ఛ భారత్- స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి 'బహిరంగ విసర్జన రహిత జిల్లా'గా మేడ్చల్‌ను ప్రకటించారు. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా కలెక్టర్ ఎంవీరెడ్డి ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న నాయిని నర్సింహారెడ్డి, జిల్లా అధికారులు

ఉత్తమ సేవలకు సత్కారం..

స్వాతంత్ర్య సమరయోధుడు మల్లాది కాశీవిశ్వనాథంతో పాటు పలు రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురిని హోంమంత్రి ఘనంగా సత్కరించారు. హరితమిత్ర అవార్డులో భాగంగా జిల్లా అటవీశాఖ అధికారి వి.కృష్ణకు నగదుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. మహిళా సంఘాలకు రూ.11.53 కోట్ల చెక్కును, గుడుంబా మానేసిన వారికి పునరావాసం కింద ఆటో రిక్షాలు, వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పలు పాఠశాలల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులకు మంత్రి మెమొంటోలను అందజేశారు. ఎంపీ సీహెచ్.మల్లారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, జడ్పీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్తు దీపాలతో మువ్వన్నెల జెండా రంగుల్లో వెలుగులీనుతున్న బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌కృష్ణ భవనం



ఆబ్కారీ భవన్‌లో పతాకావిష్కరణ చేసిన ఎక్సైజ్ కమిషనర్ చంద్రవదన్, అకున్ సబర్వాల్ తదితరులు



బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ త్రివేది



హైదరాబాద్ కలెక్టరేట్‌లో వందన సమర్పణ చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రశాంతి. అవార్డులు అందుకుంటున్న డీఈఓ రమేష్, ఆర్టీఏ జేసీ పాండురంగనాయక్

జెండా ఎగిరే.. కోట మురిసే..

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, గోల్కొండ

మువ్వన్నెల జెండా రెపరెపలు... జాతీయ స్ఫూర్తిని రగిలించే భావోద్వేగ వాతావరణం.. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలిపే ప్రత్యేక గీతాలు... త్రివర్ణ పతాక ఆవిష్కరణ కోసం కోటకు వచ్చిన వేలమంది పిల్లలు.. పెద్దలు... విద్యార్థులతో గోల్కొండ కోట త్రివర్ణ శోభితంగా మారింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్ఫూర్తిదాయక ప్రసంగం ఉత్తేజాన్నిచ్చింది. ఉదయం నుంచి మొదలైన జెండా పండుగ వాతావరణంతో కోట మురిసిపోయింది. తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను చాటేందుకు 950మంది కళాకారులు అత్యుత్తమంగా కళారూపాలను ప్రదర్శించారు. కోట పరిసర ప్రాంతాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు కోటకు దారితీసే మార్గాల్లో కిలోమీటర్ దూరం నుంచే దుకాణాలను మూయించారు. ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు ట్రాఫిక్ స్తంభించకుండా చర్యలు తీసుకోవడంతో జెండా పండుగ వేడుక సజావుగా పూర్తయ్యింది.

ప్రత్యేక అంశాలు... ఆకర్షణలు..

- పాసులు లేని వారు తిలకించేందుకు బంజారాదర్వాజా, బలాహిస్సార్ బస్టాపు వద్ద ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు.
- ఉదయం 9గంటలు: పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి కోటకు చేరుకున్నారు. అనంతరం తెరాస నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు వచ్చారు.
- ఉ.9.05: కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తన నియోజకవర్గ కార్పొరేటర్లతో వేడుకల్లో పాల్గొన్నారు. వీరితో పాటు హైదరాబాద్ ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రశాంతి కోటకు చేరుకున్నారు.
- ఉ.9.09: పౌరసరఫరాలశాఖ కమిషనర్ సి.వి.ఆనంద్ కుటుంబసమేతంగా కోటకు వచ్చారు. కొద్దిసేపటికి ప్రభుత్వ సలహాదారు ఏ.కే.ఖాన్ చేరుకున్నారు.
- ఉ. 9.26: మేయర్ బొంతు రామ్మోహన్ వచ్చారు.
- ఉ. 9.33: డీజీపీ అనురాగ్ శర్మ వచ్చారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు చేరుకున్నారు.
- ఉ.9.38: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ గోల్కొండకు కోటకు చేరుకున్నారు వేదిక వద్ద భద్రతను పర్యవేక్షించారు.
- ఉ.9.47: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కోటకు చేరుకున్నారు. ప్రధాన ద్వారం వద్ద ముఖ్యమంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.



భెల్‌లో సీఆర్‌పీఎఫ్ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జీఎం ఇన్‌ఛార్జ్ ఈడీ బాలకృష్ణన్



మదీనా జంక్షన్‌లో జెండాను ఎగురవేసిన ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



రంగారెడ్డి జడ్పీ ప్రాంగణంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సునీతారెడ్డి



జలమండలిలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ఎండీ దానకిషోర్, అధికారులు, ఉద్యోగులు



తార్నాకాలోని హెచ్‌ఎండీఏ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ చిరంజీవులు



హిమాయత్‌నగర్‌లోని పర్యాటకాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎండీ క్రిస్టినా జడ్.చోంగ్తూ



గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఈడీ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఎగురవేస్తున్న ఈడీ పురుషోత్తం



సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న ద.మ.రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్



బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చిన్నారులకు మిఠాయి తినిపిస్తున్న బాలకృష్ణ



ఈసీఐఎల్‌లో జెండా వందనం చేస్తున్న సీఎండీ దేబాశీష్‌దాస్



ఎన్‌ఎఫ్‌సీ మైదానంలో మాట్లాడుతున్న ఛైర్మన్, సీఈ కల్యాణ కృష్ణన్



సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరేడ్ మైదానంలో...

నియోజకవర్గానికి 1400 ఇళ్లు: ఉప ముఖ్యమంత్రి

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆదాయంలో సింహ భాగం సంక్షేమానికి వెచ్చిస్తూ ప్రజలు జీవన భద్రతకు ప్రాధాన్యమిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరేడ్ మైదానంలో రంగారెడ్డిజిల్లాకు సంబంధించి స్వాంతత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ 35.87లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.5,330 కోట్ల ఆసరా పింఛన్లు అందిస్తున్నట్లు వివరించారు.

18.5లక్షల మందికి రక్షిత మంచినీరు..



జెండా ఎగురవేస్తున్న మహమూద్ అలీ

రంగారెడ్డిజిల్లాలో మిషన్ భగీరథ పథకం కింద.. ఓఆర్ఆర్ వెలుపల ఉన్న 11లక్షల మందికి, ఓఆర్ఆర్ లోపల ఉన్న 7.5లక్షల మంది ప్రజలకు సురక్షిత మంచినీరు అందించేందుకు రూ.వేల కోట్లతో పనులను ప్రారభించినట్లు ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. మిషన్ కాకతీయ కింద మొదటి విడదలో 310 చెరువులు, రెండువ విడతలో 380 తటాకల్లో 231 చెరువుల పనులు పనులు పూర్తి చేశామని, మూడో విడదలో 217లో 189 తటాకల్లో పనులు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో గ్రీన్ ఫార్మాసిటీ, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు 7,939 ఎకరాల స్థలం అందుబాటులో ఉంచామని, పరిశ్రమల స్థాపనకు 328 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. రూ.1280.22 కోట్ల పెట్టుబడితో 1850 మందికి ఉపాధి లక్ష్యంతో సంస్థలను స్థాపించామన్నారు. జిల్లాలో 90 శాతం రైతుల భూముల సమగ్ర సర్వే పూర్తయిందన్నారు. మహిళా సాధికారత కింద 826 మహిళా సంఘాలకు రూ.29,91,75000 బ్యాంకు లింకేజీ రుణాలు అందించామన్నారు. వచ్చే రబీ నాటికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, సంయుక్త సీపీ షానవాజ్ ఖాసిం, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డీఆర్‌డీఓ బ్యాంకు లింకేజ్ కింద 1806 మహిళా పొదుపు సంఘాలకుగాను రుణాల సంబంధిత రూ.40.56 కోట్ల చెక్కును జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు పి.శ్రీరాములు, కొండవీటి రాధాకృష్ణ, సంజీవరెడ్డి, నాగిళ్లగుప్తలను ఉప ముఖ్యమంత్రి మహూద్ అలీ సన్మానించారు. జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన 145 విభాగాల్లో ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.



మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలో...

రంగారెడ్డి జిల్లా కోర్టులు: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కెల్లా ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో కేసులు పెండింగులో ఉన్నాయని, అదే స్థాయిలో పరిష్కారాలూ అవుతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.రేణుక అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టుల ఆవరణలో ఆమె త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గంగాపురం చంద్రశేఖర్‌రెడ్డి, సైబరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సునీత, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి విప్లవరెడ్డి, సంయుక్త కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.



శంషాబాద్ విమానాశ్రయంలో జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న కార్యనిర్వాహక అధికారి ఎస్‌జీకే కిషోర్



జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(హైదరాబాద్)లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఉప కులపతి వేణుగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ యాదయ్య తదితరులు



చంచల్‌గూడ జైళ్ల శాఖ పరేడ్ మైదానంలో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ తదితరులు



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి, వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు

తిరంగా.. ఉప్పొంగ..



బంజారాహిల్స్‌లో ఆకాశంలో మూడు రంగుల బెలూన్లు



హరితహారం, డ్రగ్స్‌భూతంపై చైతన్యానికి నెక్లెస్‌రోడ్డులో ఓ స్వచ్ఛంద సంస్థ ర్యాలీ



పాతబస్తీలోని ఓ దుకాణంలో ప్రత్యేక అలంకరణ



విద్యుత్తు వెలుగుల్లో ధగధగలాడుతున్న అసెంబ్లీ భవనం





వెలుగులీనుతున్న చార్మినార్, రవీంద్రభారతి





లుంబినీ పార్కు వద్ద వివిధ రకాల బైకులపై త్రివర్ణ పతాకాలతో ర్యాలీలో పాల్గొన్న యువతీ యువకులు



నెక్లెస్‌రోడ్డులో యువకుల త్రివర్ణోత్సాహం

దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరంలో కోలాహలంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రత్యేక అలంకరణలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. యువతరం దేశభక్తిని చాటే పలు కార్యక్రమాలతో సందడి చేశారు.

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి



సామాన్యుడి సంబురం





ఒక ఆటోవాలా ఇలా.. ద్విచక్ర వాహనదారి..



రిక్షావాలా దేశభక్తి



ప్రగతినగర్ అంబీర్‌చెరువులో పడవపై జెండాను ఆవిష్కరించిన ఉప సర్పంచి చల్లా సుధీర్‌రెడ్డి, ఉమాదేవి దంపతులు





సైబరాబాద్ కమిషనరేట్‌లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



మూసాపేటలో భారీ జెండాతో పంచశీల హైస్కూలు విద్యార్థులు



రైల్వే క్రీడా ప్రాంగణంలో..










గోల్కొండ కోటలో...



సాంస్కృతిక సౌరభం





యువత కేరింత....



సికింద్రాబాద్ కార్గిల్ స్తూపం వద్ద సైన్యం వేడుకలు



స్ఫూర్తిదాయక సందేశాలతో కోఠిలో ఎన్‌సీసీ విద్యార్థుల ర్యాలీ



చేతిలో త్రివర్ణ పతాకాలతో నల్లకుంటలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నటి సిమ్రత్ జునేజా, మోడల్ నాజియా



వృత్తిలోనూ దేశభక్తి

మంగళవారం మూడురంగుల దోమతెరలు అమ్ముతున్న ఓ వీధి వ్యాపారి



చూపు తిప్పుకోలేం!



సైకిల్ కాదు గురూ!



వనితా.. వన్నె!

వాహన వైభవం!

పంద్రాగస్టును పురస్కరించుకుని దక్కన్ హెరిటేజ్ ఆటో మొబైల్ అసోసియేషన్ వింటేజ్ వాహనాల ప్రదర్శన ఏర్పాటు చేసింది. లుంబినీ పార్కులో నిర్వహించిన ప్రదర్శనలో 1932 నుంచి 1960 మధ్య తయారైన కార్లు, బైక్‌లు కనువిందు చేశాయి. పాత వాహనాలు కొత్తదనంతో ఆకట్టుకోగా.. నూతన వాహనాలు వినూత్నంగా దర్శనమిచ్చాయి. ప్రదర్శనను మంగళవారం ఉదయం నగర సంయుక్త కమిషనర్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. భవిష్యత్తు తరాలకు పాతవాహనాలు భద్రపర్చుకోవడం అభినందనీయమన్నారు. పదేళ్లుగా నిర్వహిస్తున్న ప్రదర్శనకు ఏటా 10 కొత్త వాహనాలు వస్తున్నాయని తెలిపారు. నగర వాసులు పిల్లలతో అక్కడికి చేరుకుని వాహనాలను చూపుతూ ఫొటోలు దిగారు. – న్యూస్‌టుడే, ఖైరతాబాద్



మాట్లాడుతున్న బీసీ మెర్చా రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయాదవ్

భాజపా బీసీ మోర్చా అసెంబ్లీ నియోజకవర్గాల సమావేశాలు 16 నుంచి

కాచిగూడ, న్యూస్‌టుడే: నగరంలో భాజపా బీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 16 నుంచి 20 వరకు అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలను నిర్వహించనున్నట్లు మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ తెలిపారు. 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు కన్వీనర్లను నియమించి నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. మంగళవారం కాచిగూడ చప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపా బీసీ మెర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహయాదవ్, ఉపాధ్యక్షుడు సదానంద్ ముదిరాజ్, కార్యదర్శి సత్యనారాయణగౌడ్, సిద్దార్థ, నగర ప్రధాన కార్యదర్శులు దశరథలక్ష్మి, లక్ష్మణ్, అశోక్, పవన్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. నగరంలో డివిజన్, నియోజకవర్గం స్థాయిలో బీసీ మోర్చా కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీసీ వర్గానికి చెందిన నరేంద్రమోదీని ప్రధాని చేసిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు.

అవార్డులు బాధ్యతను పెంచుతాయి

విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవంలో: డా.కొణిజేటి రోశయ్య



అవార్డు గ్రహీతలతో రోశయ్య, అతిథులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న మనిషిని ఆదుకున్నప్పుడు కలిగే ఆత్మసంతృప్తి కోట్లు సంపాదించినా ఉండదని తమిళనాడు మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య అన్నారు. డా.ఏఎస్‌రావు ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న వారికి విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథి డా.కొణిజేటి రోశయ్య మాట్లాడుతూ.. పురస్కారం అందుకున్నాం కదా.. జీవితంలో ఎంతో సాధించామనే భావనతో కాకుండా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించే ప్రయత్నం చేయాలన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, నిమ్స్ పూర్వ సంచాలకులు డాక్టర్ కాకర్ల సుబ్బారావు, పూర్వ డీజీపీ స్వరణ్‌జీత్‌సేన్, దైవజ్ఞశర్మ పురస్కార గ్రహీతలను అభినందించారు. డా.ఎ.ఎస్.రావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులకు వైద్యరత్న, సమాజ సేవకులను సేవా రత్న, పండిట్ రామచంద్ర చౌహాన్ పురస్కారాలతో సత్కరించారు.

18న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు

కీసర: మేడ్చల్ జిల్లాలో ఈనెల 18న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవీందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-3లోని అసోసియేషన్ కార్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమలు పెట్టబోయే వారికి, వివిధ ప్రభుత్వ పథకాలు, టీఎస్‌ఐపాస్ మీద అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పరిశ్రమలు స్థాపించేందుకు కావాల్సిన సమగ్ర సమాచారం తెలియజేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి హాజరవుతారన్నారు.

గోదాములే బియ్యం మెక్కుతున్నాయా!

- పైకేమో 50 కిలోల బస్తా
- తూకం వేస్తే 1.5-3 కిలోలు తక్కువ
- ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య
- చేతులెత్తేసిన నగర పౌరసరఫరాల సంస్థ యంత్రాంగం
- గిడ్డంగుల్లోనే చేతివాటమంటున్న రేషన్ డీలర్లు
- అంతిమంగా కోత పడుతున్నది పేదలకే

ఈనాడు, హైదరాబాద్



నగర పౌరసరఫరాల సంస్థ అధికారులేమో ఒక్క బియ్యపు గింజ కూడా తేడా రాకుండా చౌకధరల దుకాణాలకు సరఫరా చేస్తున్నామంటున్నారు.. రేషన్ డీలర్లేమో కాదు.. కాదు తక్కువగా వస్తున్నాయి.. కావాలంటే మీరే చూడండంటూ 50 కిలోల సంచుల్ని తూకం వేసి కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నారు. తాజాగా ఇదే అంశంపై ఉన్నతాధికారులు సైతం నజర్ పెట్టడంతో 'తరుగు' మరోసారి చర్చనీయాంశమైంది.

'తరుగు' నిజమే..!

గ్రేటర్‌లో 12 పౌరసరఫరాల శాఖ సర్కిళ్ల పరిధిలో 1300కు పైగా చౌకధరల దుకాణాలున్నాయి.. ప్రతి నెలా ఒక్కో దానికి సగటున 100 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.. అంటే 50 కిలోలవి 200 బ్యాగులు వస్తాయన్న మాట. ఇంత వరకు అంతా బాగానే ఉంది.. పైనేమో సంచిపై 50 కిలోలు అని అందరికీ కనిపించేలా రాసి ఉంటుంది. ఒక్కసారి తూకం వేస్తే అసలు బండారం బయట పడుతుంది. ఒక్కో బస్తాలో కనీసం 1.5 కిలోల నుంచి 3 కిలోల వరకు తక్కువగా ఉంటోంది. ప్రతి నెలా ఈలెక్కన ఒక్కో దుకాణానికి ప్రతి నెలా కనీసం 3 క్వింటాళ్ల బియ్యం తక్కువగా వస్తున్నాయన్న మాట.. 90 శాతం దుకాణాల్లో ఇదే పరిస్థితి. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్స్(ఈపోస్) యంత్రాల రాకతో ప్రతి బియ్యపు గింజకు లెక్క చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంకేముంది.. డీలర్లు 'తరుగు' పేరు చెప్పి లబ్ధిదారులకు కోత పెడుతున్నారు. కొన్ని చోట్లనేమో ఒక్కో కార్డుకు 2 కిలోలు లేదా 3 కిలోలు తక్కువగా ఇస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లోనేమో ఒక్కో లబ్ధిదారుడికి 6 కిలోలకు బదులుగా 5 కిలోలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ వ్యవహారంలో అంతిమంగా నష్టపోతున్నది పేదలే.

పట్టించుకుంటేగా..!

'అన్ని ఎంఎల్‌ఎస్ పాయింట్లలో సీసీ కెమెరాలను బిగించాం. అక్రమాలు జరిగేందుకు అవకాశమే లేదు. రేషన్ దుకాణాలకు వెళ్లే ముందు పక్కాగా తూకం వేసి మరీ ఇస్తున్నాం. ఒకవేళ తరుగు ఉంటే.. అదనంగా బియ్యం అందజేస్తున్నాం' అంటూ నగర పౌరసరఫరాల సంస్థ అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయినా.. ఎందుకు తక్కువగా వస్తున్నాయంటూ డీలర్లు ప్రశ్నిస్తే మాత్రం బదులివ్వడం లేదు. వాస్తవానికి ఈ సమస్య ఇప్పటిది కాదు.. ఏళ్ల నాటిది. సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దొందూ.. దొందే అన్నట్లుగా రేషన్ డీలర్లు కూడా పెద్దగా పట్టించుకోలేదు. అప్పట్లో ఈపోస్ యంత్రాలు లేవు.. డీలర్లు ఆడిందే ఆట.. పాడిందే పాట.. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రతి బియ్యపు గింజకు లెక్క చెప్పాల్సి రావడంతో డీలర్లు 'తరుగు'పై ఫిర్యాదులు మీద ఫిర్యాదులు చేస్తున్నారు. 'మేమేమో ఎలక్ట్రానిక్ కాంటాలు వాడకపోతే చర్యలు తీసుకుంటారు. గోదాంల్లో మాత్రం తూకం వేయకుండానే సరుకుల్ని రవాణా చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం' అంటూ నిలదీస్తున్నారు.



'దారి' తప్పుతున్నదెక్కడ..?

అసలు సమస్య ఎక్కడుంది..? దారి తప్పుతున్నదెక్కడ..? అన్నదే ఇప్పుడు ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ప్రశ్నలు. సాధారణంగా భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) గోదాంల నుంచి ప్రభుత్వం నియమించిన స్టేజ్ 1 గుత్తేదారు రేషన్ బియ్యాన్ని మండల నిల్వ కేంద్రాలకు(ఎంఎల్‌ఎస్ పాయింట్లు) చేర్చుతారు. ఎఫ్‌సీఐ గోదాంలలో నిల్వ ఉంచినప్పుడే కొంత బియ్యం ఎలుకలు, పందికొక్కులకు ఆహారం అవుతాయి. అవి చేసిన రంధ్రాల వల్ల రవాణా చేసే క్రమంలో మరి కొంత కిందకు పోతాయి. ఎంఎల్‌ఎస్ పాయింట్లలో నిల్వ చేసినప్పుడు ఇంకొన్ని పడిపోతాయి.. అక్కడ పనిచేసే సిబ్బంది, కూలీలు రంధ్రాలు పెట్టి బియ్యాన్ని తస్కరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎలాగూ డీలర్లు ఎంఎల్‌ఎస్ పాయింట్లకు రారన్న ధైర్యంతో తూకం వేయకుండానే బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇది సాంకేతిక యుగం. అయినా.. ఏ గోదాంల్లోనూ ఎలక్ట్రానిక్ కాంటాలు లేవంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇదే అక్రమార్కులు వరంగా మారింది. గోదాంల నుంచి చౌకధరల దుకాణానికి చేర్చే క్రమంలోనూ ఇంకొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారంటూ రేషన్ డీలర్లు వాపోతున్నారు. అలా తస్కరించిన బియ్యాన్ని అక్రమార్కులు స్టేజ్ 1, స్టేజ్ 2 గుత్తేదారులకు చెందిన వాహనాల్లో అదును చూసి పక్కదారి పట్టిస్తున్నారంటూ వివరిస్తున్నారు. గతంలోనే పోలీసులు ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచే నేరుగా సరుకులు పక్కదారి పడుతున్నట్లుగా ప్రభుత్వానికి నివేదించడం గమనార్హం.

ఇప్పటికైనా..?

'తరుగు' వ్యవహారంపై డీలర్లు ఏకంగా పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తెచ్చినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. వాస్తవ పరిస్థితిపై కమిషనర్ ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. తాజాగా బియ్యం సేకరణ, ఈపోస్ విధానం, దీపం తదితర అంశాలపై చీఫ్ రేషనింగ్ అధికారి(సీఆర్వో), సంయుక్త కలెక్టర్లు, డీసీఎస్‌వోలు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు, ఎఫ్‌సీఐ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ అంశాన్ని చర్చించారు. పక్కాగా తూకం వేసి రేషన్ డీలర్లకు కోటాను అందజేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న వేబ్రిడ్జిలను ఉపయోగించుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఎంఎల్‌ఎస్ పాయింట్ల ఇన్‌ఛార్జిలు, జిల్లా మేనేజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



గోల్కొండ కోటలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి పురస్కారాలు అందుకొంటున్న ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, శివప్రసాద్. ఆర్డీవో చంద్రకళ, సినీ రచయిత సుద్దాల అశోక్‌తేజ. కవి, గాయకుడు జయరాజ్.



కోరి వస్తోన్న కొలువు.. రారమ్మంటోన్న చదువు

మాదాపూర్ న్యూస్‌టుడే

కళాశాల చదువు ముగుస్తుందో.. లేదో.. తెలియగానే యువత ఉద్యోగాల కోసం వెతుకుతుంటారు. ప్రాంగణ నియామకాలు.. నేరుగా దరఖాస్తు చేయడం.. ఇలా ఏ అవకాశాన్ని వదలరు. చదువు ముగిసేలోగానే కొలువును కోరుకుంటుంటారు.. అయితే.. ఇటీవల నగర యువత ఆలోచనలో మార్పు కనిపిస్తోంది..

డిగ్రీ పూర్తికాగానే ఏదైనా మంచి కంపెనీలో ఉద్యోగం చేయాలి.. పట్టా చేతికి రాగానే బహుళజాతి కంపెనీలో చేరిపోవాలి.. ప్రాంగణ నియామకాల్లో కొలువు వెతుక్కుంటూ వస్తే ఎగిరి గంతెయ్యాలి.. అనుకునే విద్యార్థులు తగ్గుతున్నారు. ప్రస్తుతం చాలా మంది డిగ్రీతో వచ్చే ఉద్యోగాలపై ఆసక్తి చూపడం లేదు. ఉన్నత చదువులకు వెళ్లేందుకే ఆసక్తి చూపుతున్నారు. ఏడాదికి రూ. 15 నుంచి 20 లక్షల వేతనాల జాబ్ ఆఫర్లను కూడా కాదనుకొని తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో పీజీ, పీహెచ్‌డీ చేసేందుకు పోటీపడుతున్నారు. తాము ఎంచుకున్న కోర్సులో పూర్తిస్థాయి పట్టుసాధించాలనే తపనతో ఉన్నత చదువులకు వెళ్తున్నారు. ట్రిపుల్‌ఐటీ, ఐఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత చదువులే లక్ష్యంగా మెరుగైన భవిష్యతుకు బాటలు వేసుకుంటున్నారు. కొందరైతే కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో వచ్చిన ఉద్యోగం వదులుకోక కొన్నాళ్లపాటు అక్కడి పనిచేస్తున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకున్నాక ఉద్యోగం మానుకొని ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్నారు. డిగ్రీ స్థాయిలో పరిశోధనలపై ఆసక్తి పెంచుకుంటున్న యువత ఆయా రంగాల్లో మరింత జ్ఞానం పెంచుకునేందుకే ఉన్నత చదువుల వైపు మొగ్గుచూపుతున్నారు.

బోధనపై ఎక్కువ ఆసక్తి

ఉన్నత చదువులకు వెళ్తున్న యువతలో అధిక శాతం బోధన రంగంలో స్థిరపడేందుకు ఇష్టపడుతున్నారు. పీజీ, పీహెచ్‌డీ చేశాక మంచి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంటున్నారు. తాము నేర్చుకున్న విద్యను, జ్ఞానాన్ని నలుగురికి పంచాలనుకుంటున్నారు. డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ.. ఇలా ఉన్నత చదువులకు క్యాంపస్‌లో దాదాపు పదేళ్లు గడుపుతున్న యువత చదువులయ్యాక అక్కడే అధ్యాపకులుగా పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. పై చదువులపై తమ పిల్లలు చూపుతున్న ఆసక్తిని తల్లిదండ్రులు ప్రోత్సాహం అందిస్తున్నారు.

ఆలోచనలకు 'అంకుర'ం

సాంకేతిక విద్యార్థులు మాత్రం డిగ్రీస్థాయిలో పరిశోధనల వైపు దృష్టిసారిస్తున్నారు. డిగ్రీ పూర్తికాగానే సమాలోచనలు జరిపి తోటి స్నేహితులతో కలిసి అంకుర సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా కంప్యూర్‌సైన్స్ రంగంలో ఉన్న యువత సరికొత్త మొబైల్ అప్లికేషన్స్, సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకవచ్చేందుకు అంకిత భావంతో కష్టపడుతున్నారు. ఇలా విద్యార్థులు డిగ్రీ అయ్యాక ఉద్యోగంలో చేరడం కంటే ఉన్నత చదువులు లేదా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే ఆశయంతో ఉంటున్నారు.

బోధన రంగంలో ఆసక్తి

– సౌజన్య పొన్నపల్లి, బీటెక్, ట్రిపుల్‌ఐటీ



ట్రిపుల్‌ఐటీలో పరిశోధనలు, అకడమిక్స్ రెండింటికి ప్రాధాన్యం ఇస్తారు. ప్రాంగణ నియామకాల్లో నాకు ఓ బహుళ జాతి కంపెనీలో మంచి ఉద్యోగం వచ్చింది. ఏడాదికి రూ.22 లక్షల వేతనం. బోధనపై ఆసక్తి ఉండటంతో పీహెచ్‌డీ చేయాలనే లక్ష్యంతో ఉన్నాను. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఎంఎస్, పీహెచ్‌డీ సీటు వచ్చింది. అందుకే ఉన్నత చదువులవైపు అడుగు వేస్తున్నా.

అమెరికాలో ఉన్నత చదువులు

– ప్రియదర్శిరథ్, ట్రిపుల్‌ఐటీ



మాది జార్ఖండ్. అమ్మానాన్న వైద్యులు. బయాలజీ సబ్జెక్టుపై ఆసక్తి లేకపోవడంతో కంప్యూటర్‌సైన్స్ వైపు వచ్చాను. మా తల్లిదండ్రులు నన్ను ఎప్పుడూ డాక్టర్ కావాలని ఒత్తిడి చేయలేదు. నాకు ఇష్టమైన కోర్సును ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇచ్చారు. ఇష్టపడి చదవటంతో నేను బీటెక్ ఈసీఈలో బంగారు పతకం సాధించగలిగాను. అమెరికాలోని ఓ ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ సీటు వచ్చింది. పీజీ అయ్యాకే ఏదైనా మంచి కంపెనీలో పనిచేయాలనేది నా లక్ష్యం.

ఐఐటీ ముంబయిలో పీహెచ్‌డీ చేస్తా

– కౌత్సవ్‌సేన్‌గుప్తా, ట్రిపుల్‌ఐటీ



ఎంటెక్ సీఎస్ఈ కోర్సు చేశాను. బంగారు పతకం సాధించా. ఇది నాకు రెట్టింపు ఉత్సాహాన్ని నిచ్చింది. ఐఐటీ ముంబయిలో పీహెచ్‌డీ సీటు వచ్చింది. పీహెచ్‌డీ అయ్యాక విద్యాబోధన చేయాలని ఉంది. మా స్వస్థలం కోల్‌కత్తా. నాన్న విశ్రాంతి ఉద్యోగి. అమ్మ గృహిణి. డిగ్రీలో చేరిన ఏడాది నుంచి ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితం వస్తుంది.



శ్రీకృష్ణ జయంత్యుత్సవాల్లో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

ఘనంగా శ్రీకృష్ణ జయంత్యుత్సవాలు

సనత్‌నగర్: రాష్ట్ర యాదవ మహాసభ ఆధ్వర్యంలో 58వ శ్రీకృష్ణ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు యల్లావుల చక్రధర్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ నాగెల్లి దుర్గయ్య యాదవ్ పాఠశాల వద్ద నుంచి శ్రీకృష్ణ భగవానుడి రథయాత్ర నిర్వహించారు. అనంతరం జెండా వందనం, గోపూజ, అన్నమాచార్య కీర్తనలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, శ్రీకృష్ణుడికి డోలారోహణం, చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణ పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మహాసభ ప్రతినిధులు అంజన్‌యాదవ్, రామ్మోహన్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్ పాల్గొన్నారు.



మేళాలో కొలువుదీరిన చేనేత ఉత్పత్తులను పరిశీలిస్తున్న సుజాత యాదవ్

వారంలో ఒకరోజు చేనేత దుస్తులు ధరించాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్‌పర్సన్ సుజాతయాదవ్

గచ్చిబౌలి: ప్రతి ఒక్కరు వారంలో కనీసం ఒకరోజు చేనేత దుస్తులను ధరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం గచ్చిబౌలి టెలికాంనగర్‌లో ఏర్పాటుచేసిన అఖిలభారత చేనేత హస్తకళా మేళాను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత హస్తకళలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత హస్తకళాకారుల అభ్యున్నతికి ప్రత్యేక పథకాల అమలుకు చర్యలు తీసుకుంటోందన్నారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన చేనేత కళాకారులు తాము రూపొందించిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. ఈనెల 27వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విరేశంగౌడ్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అల్పాదాయ వర్గాలకు ఉచిత పరీక్షలు

– మిధాని సీఎండీ డాక్టర్ డీకే లిఖీ

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: మిశ్ర ధాతు నిగమ్ (మిధాని) లిమిటెడ్‌కు చెందిన మిధాని టౌన్‌షిప్ పరిధుల్లోని అల్పాదాయ వర్గాలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించామని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డాక్టర్ దినేష్ కుమార్ లిఖీ పేర్కొన్నారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణతోపాటు పలు అంశాల ద్వారా అల్పాదాయ వర్గాలకు చేయూత అందిస్తున్నామని వివరించారు. మిధాని టౌన్‌షిప్‌లో మిధాని చారిటబుల్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక చికిత్స విభాగాన్ని సందర్శించి రక్తపోటు పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ టీవీరెడ్డితో కలిసి హెల్త్ సెంటర్‌లోని పలు విభాగాలు పరిశీలించి వైద్యులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. టౌన్‌షిప్ పరిసరాల్లో పలు ప్రాంతాల్లో ఉంటున్న అల్పాదాయ వర్గాలకు ఉచిత పరీక్షలతోపాటు మందులు పంపిణీ చేస్తామన్నారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా సేవలు మరింత విస్తృతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ ఎ.రామకృష్ణారావు, ఏజీఎం కె.ఆనంద్‌కుమార్, మిధాని ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.శ్రీహరి, వైద్యులు కృష్ణమోహన్, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శివారుకు మంజీరో!

'మంజీరా నీటి సరఫరాకు ముఖ్యమంత్రి పచ్చజెండా ఊపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు పూర్తి చేసి.. ట్రయల్‌రన్ పూర్తి చేశాం. ఇక అధికారికంగా నీటిసరఫరా ప్రారంభిస్తాం'.

– రెండేళ్ల కిందట గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చెప్పిన మాటలివి.

'నగర శివారు గ్రామాల పరిధిలో మంజీరా నీటిసరఫరా నిమిత్తం ఏడేళ్ల కిందటే పైపులైన్ల పనులు పూర్తి చేశారు. తాజాగా మిషన్‌భగీరథ కింద అని మరోసారి గోతులు తీసి పైపులైను పనులు చేపట్టారు. మంజీరా పైపులైన్ల నుంచి ఇప్పటి వరకు చుక్క నీరు సరఫరా కాలేదు. గతంలో వేసిన పైపులైనుకే మిషన్‌భగీరథ పథకం కింద సరఫరా చేసే నీటిని అనుసంధానం చేస్తే సరిపోయేది. ఇక్కడి అధికారులు కొత్తగా పైపులైను పనులు చేపడుతున్నారు'. – ప్రస్తుత పరిస్థితిది

- నిరుపయోగంగా మారిన రూ.30కోట్ల పైపులైన్లు
- మిషన్‌భగీరథ కింద రూ.275కోట్ల నిధులు
- గత పైపులు వినియోగించుకోకుండా మళ్లీ వేస్తున్న వైనం

న్యూస్‌టుడే, మొయినాబాద్

నగర శివారులో మిషన్‌భగీరథ పనుల వ్యవహారం అనుమానాలకు తావిస్తోంది. ఓ వైపు తెలంగాణ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి ఇంటికి నల్లా నీటిని అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతుండగా.. నీటిసరఫరా విభాగం అధికారుల పనితీరు సందేహాస్పదంగా మారింది. గతంలో మంజీర నీటిసరఫరాకు ఏడేళ్ల క్రితం కొన్ని ప్రాంతాల్లో పైపులైన్లు, ఉపరితలజలభాండాగారాలు(ఓహెచ్ఎస్ఆర్) నిర్మించారు. ఇందుకు రూ.30.5కోట్ల నిధులను వినియోగించారు. దీనికితోడు నగర శివారులోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులకు సర్కారు రూ.275కోట్ల నిధులను కేటాయించింది. ప్రస్తుతం పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. పైపులైన్ల పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయి. అవసరమైన చోట్ల ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. మంజీరా నీటిసరఫరా కోసం వేసిన పైపులైన్లను మిషన్ భగీరథకు ఉపయోగించుకొనే అవకాశం ఉండగా.. అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా నిధుల దుబారా కోణంలో వ్యవహరిస్తున్నారు. గతంలో వేసిన పైపులైన్లను పట్టించుకోకుండా.. కొత్తగా పైపులైను పనులు చేపడుతుండటం చర్చనీయాంశంగా మారింది. దీనివల్ల గతంలో వెచ్చించిన రూ.30.5కోట్ల నిధులు ఇప్పుడు బూడిదలో వేసిన పన్నీరుగా మారింది.



మంజీర నీటికోసం ఆవిష్కరించిన శిలాఫలకం



మొయినాబాద్ మండలం అప్పోజిగూడ సమీపంలో మంజీర నీటి నిల్వ కోసం నిర్మించిన ఉపరితల జలభాండగారం..

నీటి గలగలలు ఏవీ..?

రెండేళ్ల క్రితమే సీఎం కేసీఆర్ చేవెళ్ల మండలంలోని 18 ఆవాస ప్రాంతాలకు మంజీర నీటిసరఫరా చేసే దస్త్రంపై సంతకం చేయగా.. నీటిజాడ మాత్రం కన్పించలేదు. ఈ మండలానికి మంజీర జలాల సరఫరాకు రూ.15కోట్ల నిధులతో పనులు పూర్తి చేశారు. మరోవైపు అయిదారేళ్లుగా వర్షాలు ఆశించిన మేర పడకపోవడంతో మంజీరాలో నీరు అడుగంటింది. నిరుడు కురిసిన వర్షాలతో జలాశయంలోకి నీరు వచ్చినా.. సరఫరా మాత్రం ప్రారంభించలేదు. ఇక శంకర్‌పల్లి మండలంలో మొదటి విడతలో 18 ఆవాస గ్రామాలల్లో రూ.8కోట్ల నిధులతో పనులు పూర్తి చేయగా.. ఇందులో కొండగుట్ట తండా, ఇరుకుంట, కాకర్లగుట్ట, రావులపల్లి కలాన్ గ్రామాలు మినహా.. మిగిలిన గ్రామాలకు ప్రతి రెండు రోజులకోసారి మంజీరా నీరు ఇస్తున్నారు. రెండో విడతలో రూ.12కోట్ల నిధులతో 10 ఆవాస గ్రామాలకు నీటిసరఫరా చేయాలన్న తలంపుతో పనులు పూర్తి చేయగా.. మొయినాబాద్ మండలంలోనూ మొదటి విడతగా 18 ఆవాసాలకు మంజీరా నీటి సరఫరాకు రూ.13.5కోట్ల నిధులతో ఏడేళ్ల క్రితమే పనులు పూర్తి చేసి.. ఓ సారి ట్రయల్‌రన్ కూడా చేపట్టారు. గతంలో ఓ సారి మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి మంజీర నీటిసరఫరాకు చర్యలు తీసుకోవాలని విన్నవించగా.. చేవెళ్లలోని 18 గ్రామాలకు నీటిసరఫరాకు ఆమోదముద్ర వేసినా.. నీటి గలగలలు మొదలు కాలేదు.

గుత్తేదార్ల 'లబ్ధి' కోసమేనా..?



మొయినాబాద్ వీరన్నపేట సమీపంలో తీస్తున్న గోతులు

హైదరాబాద్ డివిజన్ గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. గుత్తేదార్లు ఇచ్చే కమీషన్ల కోసమే మంజీరా నీటిసరఫరా కోసం వేసిన పైపులైన్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. మిషన్‌భగీరథ కింద మరోసారి పైపులైన్లు పనులు చేపడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారికి ఒకవైపు నుంచి మంజీరా నీటిసరఫరా పైపులైన్లు నిర్మించగా.. మరోవైపు మార్గంలో మిషన్‌భగీరథ పైపులైన్ల ఏర్పాటు పనులు కొనసాగుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో వేసిన పైపులు చోరీకి గురవుతుండగా.. పైపులైను మధ్యలో ఏర్పాటు చేసిన వాల్వ్‌లను గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోతున్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనలో చాడ వెంకట్‌రెడ్డి తదితరులు

సీపీఐ కొవ్వొత్తుల ప్రదర్శన

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో చిన్నారులు మృతి చెందడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని భర్తరఫ్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో లిబర్టీ అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. చాడ మాట్లాడుతూ, ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలి కాషాయీకరణపై దృష్టి నిలపడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. సీపీఐ నగర కార్యదర్శి ఇ.టి.నర్సింహ, నాయకులు బి.వెంకటేశం, ఛాయాదేవి, అనిల్, శ్రీకాంత్, హరినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న నలుగురు అరెస్టు

ధూల్‌పేట: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వీరి నుంచి ఒక స్కూటరుతోపాటు మొత్తం 9 వందల విస్కీ, బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ ఎన్.అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం దుకాణాలన్నీ మూసి ఉండటాన్ని ఆసరాగా తీసుకొని కొందరు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధూల్‌పేట, మచిలీపురా, జిన్సీచౌరాహీ, టక్కేర్‌వాడీ, బోయిగూడకమాన్ తదితర ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నలుగురిని అరెస్టు చేశారు. వీరిలో మచిలీపురాకు చెందిన శైలేందర్‌సింగ్, జిన్సీచౌరాహీకి చెందిన విజేశ్‌సింగ్, టక్కేర్‌వాడీకి చెందిన నీలేశ్‌కుమార్, ఎల్లారెడ్డిగూడకు చెందిన మధుబాబు ఉన్నారు.

పన్ను.. దన్ను!

- పంచాయతీల్లో మెరుగవుతున్న పన్ను వసూళ్లు
- 131 పంచాయతీలకు 'పనితీరు' నిధులు

ఈనాడు–హైదరాబాద్: పంచాయతీల్లో పన్నుల వసూళ్లంటే ప్రహసనమే. ఇంటి పన్ను కట్టమంటే రాజకీయ ఒత్తిళ్లు.. సాధారణంగా పన్నులు కట్టేందుకు ఎవరూ ముందుకు రారు. కనీసం 50శాతం పన్ను వసూలైనా గొప్పే అనుకొనే పరిస్థితి. ఈ పద్ధతి క్రమంగా మారుతోంది. అధికారాలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పన్నుల వసూళ్లను ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది 131 పంచాయతీలు 100శాతం మేర పన్ను వసూళ్లు చేశాయి. ఆయా పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకంగా పనితీరు నిధులు(పెర్ఫార్మెన్స్ గ్రాంట్) దక్కే అవకాశం ఉంది.

అవగాహన పెంపొందడంతో..

పంచాయతీలకు స్థానికంగా వసూలయ్యే పన్నులే ప్రధాన ఆర్థిక వనరు. తమ హయాంలో పన్నుల వసూళ్లు గట్టిగా చేస్తే ప్రజల్లో తమపై వ్యతిరేకత వస్తుందని పంచాయతీల పాలకవర్గాలు భావిస్తుంటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ భావన కొంత తగ్గుతోంది. స్థానికంగా నిధులు సమకూర్చుకోకపోతే అభివృద్ధి పనులు చేయలేమనే అవగాహన పెరుగుతుండటంతో పంచాయతీలో పన్నుల సేకరణ వృద్ధి చెందుతోంది. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. పెద్ద నోట్ల రద్దు తర్వాత పన్ను చెల్లింపులకు వినియోగించవచ్చనే అవకాశం సైతం వసూళ్లు పెంచింది. నగర శివారుల్లో ప్రధానంగా రాజేంద్రనగర్, హయత్‌నగర్ మండలాల్లో అధికంగా వసూలయ్యాయి. ఇతర ప్రాంతాల్లో మాత్రం సిబ్బంది శ్రద్ధ తీసుకున్నారు.

90శాతం వసూళ్లు..

నగర శివారు పంచాయతీలు సహా మొత్తం రంగారెడ్డిజిల్లా పరిధిలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.63 కోట్లు అంటే 90శాతం మేర పన్నులు వసూలయ్యాయి. కేశంపేట మండలంలో 9 పంచాయతీలు నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేశాయి. అలాగే పూజపల్లి, గంట్ల వెల్లి, మాణిక్యమ్మగూడ, కొత్తూరు తదితర 131 పంచాయతీలు ఈ ఏడాది వందశాతం పన్నులను వసూలు చేశాయి. 2015-16లో కేవలం 40 గ్రామ పంచాయతీలు మాత్రమే నూటికి నూరుశాతం పన్నులను వసూలు చేశాయి. గత ఏడాది నూరు శాతం పన్నులు వసూలు చేసినందుకు 40 పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం రూ.3.61 కోట్లు పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద విడుదల చేసింది. అంటే ఒక్కో పంచాయతీకి సుమారు రూ.9లక్షలు చొప్పున మంజూరు అయ్యాయి. పనితీరు నిధులు ఈసారి 131 పంచాయతీలకు విడుదలయ్యే అవకాశం ఉందని డీపీఓ పద్మజ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ నిధులు అందితే పంచాయతీల అభివృద్ధికి మరింత చేయూత లభించనుంది.



మా తుఝే సలామ్

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: 'మా తుఝే సలామ్..' అంటూ మాతృభూమికి వందనం చేస్తూ.. యువ గాయనీ గాయకులు ఆలపించిన దేశ భక్తి గీతాలు ప్రేక్షకుల్లో నూతనోత్తేజాన్ని కలిగించాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి రవీంద్రభారతి మినీ ఆడిటోరియంలో ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'మా తుఝే సలామ్' పేరిట సంగీత విభావరి నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాపాధికారత సంస్థ ఛైర్మన్ ఎ.వెంకటేశ్వర రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రారంభించారు.



సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీమాత చర్చి వీధిలో 'మేరీమాత ఆరోహణాదినం' పురస్కరించుకొని మంగళవారం నాడు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాత విగ్రహంతో క్రైస్తవ భక్తులు ఊరేగింపులో పాల్గొని స్తుతిస్తూ కొనసాగించారు.